

ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మాతృమూర్తి వైఎస్ విజయమ్మను విశాఖ ఎయిర్‌పోర్టులో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఎంపి ఎంవివి సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చెం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.
(గాజువాక, ప్రభాతవార్త)



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 13 సెప్టెంబర్ 2022


# టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రాక నేడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మంగళవారం విశాఖపట్నం రానున్నారు. ఉదయం 5 గంటలకు విశాఖ రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. అనంతరం 9.30 నిమిషాలకు పెందుర్తి నియోజకవర్గం, రాంపురం గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.30 నిమిషాలకు అనకాపల్లి పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పెందుర్తి నియోజకవర్గం, 77వ వార్డు నడుపూరులో జగనన్న కాలనీలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఉద్యోగాల పేరిట నట్టేట ముంచిన

# స్మార్ట్‌యోజన సుధాకర్‌రాజు అరెస్ట్

**రంగంలోకి సీఐడీ- రూ.కోట్లలోనే మోసం చేసినట్టు గుర్తింపు! - నిగ్గుతేల్చేపనిలో నిమగ్నమైన సీఐడీ**



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఉద్యోగాల పేరిత నిరుద్యోగుల్ని మోసం చేసి, పరారైపోయిన స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ, స్మార్ట్ విలేజ్ ఎండీ ఇందుకూరి సుధాకర్ రాజును సీఐడీ పోలీసులు ఆదివారం అరెస్ట్‌చేశారు. మోసం, ప్రభుత్వ నిధులు కాజేసే ప్రయత్నం తదితర సెక్షనుల నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టు అనుమతితో మళ్లీ ఆయన్ను కస్టడీలోకి తీసుకొని పూర్తిస్థాయి విచారించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల ఫిర్యదు మేరకు, ఉన్నతాధికారుల ఆదేశాలతో, కోర్టు అనుమతితో ఆయన్ను విచారిస్తామని సీఐ బుచ్చిరాజు తెలిపారు. అనాకపల్లికి చెందిన సుధాకర్ రాజు నర్సీపట్నం కేంద్రంగా కార్యాలయం తెరిచి పలు ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలిప్పిస్తామని మూడేళ్ల క్రితం ప్రకటించారు. అనకాపల్లికి చెందిన ఆయన ఎగ్జిక్యూటివ్‌లుగా నెలకు రూ.25 వేల చొప్పున జీతానికి తీసుకుని కార్యాలయంలో ఉంచారు. వీళ్ళ దగ్గర కాషన్ డిపాజిట్ పేరిట మూడు నుంచి ఐదు లక్షల రూపాయల చొప్పున అనధికరంగా తీసుకున్నట్టు సమాచారం. అదే విధంగా ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరిజిల్లాల్లో 25మంది వరకు ప్రతినిధుల్ని నియమించుకుని వారికి నెలనెలా సుమారు 18 జీతం ఇచ్చేలా ఉద్యోగాలిచ్చినట్టు తెలుస్తోంది. వారి నుంచి కూడా రూ.50 వేల నుంచి రూ.3 లక్షల చొప్పున కలెక్షన్ చేసినట్లు తేలినట్టు తెలిసింది. ఐదు జిల్లాల మేర నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పిస్తామని, ప్రభుత్వ నిధులు సద్వినియో గమయ్యేలా, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయాల్సి ఉంటుందని, డిగ్రీ పూర్తిచేసిన వారంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలంటూ అప్పట్లో సుధాకర్ రాజు పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో అభ్యర్థులు క్యూ కట్టారు. కాగా, సుధాకర్‌కు పెద్దలతో వున్న పరిచయాలున్న కారణంగా... ఆయనతో పెద్దలు దిగిన ఫోటోలను సైతం తనకు అనుకూలంగా మలుచుకున్నట్టు సమాచారం. కాషన్ డిపాజిట్ కింద పెద్ద ఎత్తున నిధులు కాజేసినట్టు తెలిసింది. నెలలు గడుస్తున్నా... ఉద్యోగాలు రాకపోవడంతో వారు నిలదీ యంగా.. నకిలీ అపాయింట్‌మెంట్ లేటర్లను వారికి పంపించినట్టు తెలిసింది. ఆ లేటర్లు నకిలీవి అని తేలియడంతో ... సుధాకర్ బాధితుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. నర్సీపట్నం పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదులు సంఖ్య పెరిగింది. బాధితుల సంఖ్య పెరిగితుండడడంతో ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించినట్టు సమాచారం. తక్షణం రంగంలోకి దిగిన సీఐడీ .. సుధాకర్‌రాజుకు చెందిన కార్యాలయంలోని కంప్యూటీర్ హార్డ్‌డిస్క్ తదితర వాటిని స్వాధీపనం చేసుకున్నట్టు తెలిసింది. సుధాకర్‌రాజు చేసిన మోసాన్ని నిగ్గుతేల్చేపనిలో సీఐడీ అధికారులు నిమగ్నమైనట్టు తెలుస్తోంది. కాగా, ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ బాధితుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇదిలావుండగా, సుధాకర్ రాజు పూర్వాపరాల మేరకు కొన్ని ఆస్తులతో పాటు బినామీలను కూడా పోలీసులు గుర్తించినట్టు సమాచారం . పక్కా సమాచారంతోనే మరోమారు సుధాకర్‌రాజును కస్టడీలోకి తీసుకున్నట్టు తెలిసింది. కస్టడీలోకి తీసుకున్నాక.. సుధాకర్‌ను విచారించగా పలు విషయాలను తెలియజేసినట్టు సమాచారం.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**పెట్టుబడులు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పెట్టుబడులు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్యానికి వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నారని ఆయన అన్నారు. ఎన్టీఆర్ ఆస్పత్రిలో కలెక్టర్ రవి సుభాష్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన అభివృద్ధి సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎక్కడా అవినీతికి పాల్పడితే సహించేది లేదని ఆయన అన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఐదు పరికరాలకు నిధులు కావాలంటే నేను ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఎక్కడ కూడా సమస్యలు లేకుండా అభివృద్ధి పథంలో ఉండాలని ఆయన అన్నారు. ల్యాబ్‌కు జనరేటర్ తన సొంత ఖర్చులతో డీజిల్ సప్లై చేసేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ ఆస్పత్రికి నాలుగు ఇంవేటర్స్ అందజేస్తామన్నారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్.శ్రావణ్‌కుమార్, స్థానిక నాయకులు ఎంపిపి గొర్ల సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు జానకీరాము, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి కొణతాల రామకృష్ణకు సుప్రీంకోర్టు నోటీసులు



ప్రభాతవార్త, విశాఖపట్నం

పార్లమెంట్ మాజీ సభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టులో కొణతాల పిటీషన్ దాఖలు చేసిన విషయం విధితమే. కొణతాల పిటీషన్ను సుప్రీంకోర్టు బదిలీ చేయాలని కేంద్రం పిటీషన్ వేసింది. రాష్ట్ర విభజనకు సంబంధించి సుప్రీం కోర్టులో దాఖలైన అనేక సిటీషన్లతో పాటు కొణతాల రామకృష్ణ పిటీషన్‌పై విచారణ జరపాలని కేంద్ర హోంశాఖ వేసిన పిటీషన్‌పై సోమవారం విచారణ జరిపిన సీజేఐ లలిత్ ధర్మాసనం కొణతాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణ ఈనెల 30వ తేదీకి వాయిదా వేసింది.

# పేదల సొంతింటి కల నెరవేర్చడం తమ అదృష్టం

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని**



ప్రభాతవార్త, భీమునిపట్నం

ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కళ నెరవేర్చడం తమ అదృష్టంగా భావిస్తున్నామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. సోమవారం ఆనందపురం మండలం గిడిజాలలో వైఎస్సార్ ఇళ్ళ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు గూడు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇళ్ళ స్థలాలు మంజూరు చేశారని, అయితే ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు కోర్టులు ద్వారా ప్రతిబంధకాలు సృష్టిస్తూ ప్రభుత్వ ఆశయాలను తీరుగార్చుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో 17వందల మంది పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశామన్నారు. మధ్యలో కోర్టు జోక్యం కారణంగా పట్టాల పంపిణీ ఆలస్యం అయిందన్నారు. అయినప్పటికీ నేడు వారి కల నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. పట్టాలు పొందిన వారందరూ విధిగా గృహాలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. శంకుస్థాపన చేసిన తామే గృహాల ప్రారంభోత్సవానికి వస్తామన్నారు. కార్యక్రమంలో వివెంఆర్‌డిఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, 6వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, కమిషనర్ లక్ష్మీశ, పలువురు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, పలు మండలాల ఎంపిపిలు, జెడ్పాటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన స్వాత్మానందేంద్ర స్వామి

**రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వానపత్రిక అందజేత**



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈనెల 26 నుంచి పీఠం నిర్వహించనున్న శ్రీశారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని అందించి ఆదిశంకరాచార్యుల వారి విగ్రహాన్ని నిర్మలా సీతారామన్‌కు బహూకరించారు. రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం, స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సుల కోసం గతంలో విశాఖ శ్రీశారదాపీఠాన్ని సందర్శించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. స్వధర్మ వహిని సంస్థ ద్వారా విశాఖ శారదాపీఠం చేపట్టనున్న ధర్మప్రచారం గురించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాత్మానందేంద్ర స్వామి వివరించారు. గిరిజన తండాలు, దళిత వాడల్లో ధర్మ ప్రచారం కోసం రూపకల్పన చేసిన ప్రణాళికపై చర్చించారు. స్వధర్మ వాహిని సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారం ఉండాలని ఆకాంక్షించారు. పూజాధికాల నిర్వహణ కోసం మత్స్యకారులు, గిరిజనులకు ప్రత్యేక తర్ఫీదునిస్తున్నట్టు తెలిపారు. కోస్టల్ కారిడార్ వెంబడి మత్స్యనారాయణుడి ఆలయాలను నిర్మించడం ద్వారా ఆయా వర్గాలపై అన్యమతాల ప్రభావం తగ్గుతుందని సూచించారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణపై పోలీసుల అభ్యంతరం

**టీడీపీ నేతలు-పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట**

**ఫుట్‌పాత్‌పై క్యాంటీన్ నిర్వహణకు అనుమతి.. శాంతించిన టీడీపీ శ్రేణులు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

కింగ్‌జార్జి ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధమైన టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో సోమవారం మధ్యాహ్నం కేజీహెచ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కెజిహెచ్ వద్ద అన్నా క్యాంటీన్ భవనం ఏర్పాటు చేసి నిత్యం అన్నదానం నిర్వహించే వారు. దాన్ని వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకాన్ని రద్దుచేసిన విషయం విధితమే. అయితే గత కొన్ని రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని కేజీహెచ్ వద్ద ఆపార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి నేతృత్వంలో అన్నక్యాంటీవ్ వద్ద పేదలకు భోజనం పంపిణీకి సిద్ధపడి వంటకాలతో అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు రంగ ప్రవేశం చేసి క్యాంటీన్ నిర్వహణకు అనుమతులు లేవంటూ అడ్డుకున్నారు. దీంతో టీడీపీ శ్రేణులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పేదలకు అన్నదానం చేస్తామంటే అడ్డుకోవడం దుర్మార్గమంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. చివరికి ఫుట్‌పాత్‌పై క్యాంటీన్ నిర్వహణకు పోలీసులు అనుమతించడంతో కథ సుఖాంతమైంది.

# జీవీఎంసీ కమిషనర్‌గా పి.రాజబాబు

**ఏపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా ప్రస్తుత కమిషనర్ లక్ష్మీశ**





ప్రభాతవార్త, విశాఖపట్నం

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీశ బదిలీ అయ్యారు. ఆయన్ను ఏపి అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా కమిషనర్ లక్ష్మీశ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో ఏపి ఆర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా, ఏపీ ట్రాన్స్‌పోర్టు ఇంచార్జి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.రాజబాబును నియమించింది. ఆయన గ్రూప్ వన్ ఆఫీసర్‌గా కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌లో జాయింట్ కమిషనర్‌గా ఉంటూ 2013 బ్యాచ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. రాజబాబు తూర్పుగోదావరి జిల్లాకు చెందినవారు. ఆయన జాయింట్ కలెక్టర్‌గా, ఎస్ఇఆప్‌పి సిఈఓగా పని చేశారు. ఇక ప్రస్తుత కమిషనర్‌గా కొనసాగుతున్న లక్ష్మీశ గత 10 నెలల క్రితం జీవీఎంసీ కమిషనర్‌గా నియమితులయ్యారు. లక్ష్మీశ పదవీకాలంలో జీవీఎంసీలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపారు. గ్రేటర్‌లో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. 'కాఫీ విత్ కార్పొరేటర్' కార్యక్రమం ద్వారా కార్పొరేటర్లతో మమేకమవుతూ వార్డు సమస్యల పరిష్కారానికి తనదైన ముద్ర వేశారు. ఇదిలా ఉండగా లక్ష్మీశ కమిషనర్‌గా నియమితులైన పది నెలలకే ఆయన్ను బదిలీ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటన్న వాదన వినిపిస్తోంది.

# ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా డి.చంద్రం కొనసాగింపు



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఫైనాన్స్, హెచ్ఆర్‌డి డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.చంద్రం పదవీకాలాన్ని రెండేళ్ళు పొడిగిస్తూ సోమవారం రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఆర్ఎఎస్ సర్వీసుకు చెందిన చంద్రం 2020లో ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నవంబర్ 2024 వరకూ కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సంస్థ సీఎండి కె.సంతోషరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన పదవీకాలం పొడిగించడం పట్ల సంస్థ అధికారులు, ఉద్యోగులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో సుమారుగా 34.26లక్షలకు గానూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. డ్రైన్లు, కల్వర్టులకు గానూ కణితి విశ్వబ్రాహ్మణ వీధిలో 16.28 లక్షలు, 17.98 లక్షలతో పాత వడ్లపూడి ఏరియాలో శంకుస్థాపనలు జరిగాయి. రానున్న కాలంలో గాజువాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖ పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయుటకు అన్ని విధాల కృషి చేస్తున్నారని అలాగే గాజువాక ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం కాబట్టి అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, వైసీపీ నాయకులు కోమటి శ్రీనివాస్, ప్రగడ వేణుబాబు, బొద్ద గోవింద్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీను, జీవీఎంసీ ఈఈ ప్రసాద్‌బాబు, సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు మింది, రాంనగర్, కాళికానగర్ ప్రాంతాలలో సుమారు 80లక్షల రుపాయలతో రోడ్లు, డ్రైనేజీలకు సోమవారం శంకుస్థాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని గుత్తేదారునిని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, నాయకులు సంద్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజుకు పప్పు రాజారావు ఘననివాళులు

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటులు పార్లమెంటు సభ్యులు కేంద్ర మాజీ మంత్రి యూవీ కృష్ణంరాజు అకాలమరణంకు గాజువాక ప్రజల తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాకలో 2000మున్సిపల్ ఎన్నికలలో గాజువాక మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా బీజెపి తరుపున పోటీ చేసిన తిప్పల చినఅప్పారావు, తెలుగుదేశం పార్టీ 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పప్పు రాజారావు పోటీ చేస్తున్న సందర్భంగా పార్లమెంటు సభ్యులు కేంద్ర మాజీ మంత్రి యూవీ కృష్ణంరాజు ఎన్నికల ప్రచారం నిమిత్తం శ్రీనగర్ వచ్చారు అంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు మరణం తీరని లోటు: మేడపాటి రవీంద్ర

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త.



జీవీఎంసీ 70వ వార్డు ఎల్వీ నగర్ బీజెపి కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దీనకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ప్రముఖ సినీ హీరో, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ సినీ హీరో కృష్ణంరాజు మరణం బీజెపికి తీరని లోటని ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసారని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు పొలిమేర శ్రీనివాసరావు, సిరసపల్లి నూకరాజు, బాటా శ్రీను, పావని, పేర్ల అప్పారావు, నాగేశ్వరరావు, పుష్పలత, గీతాసింగ్ తదితరులు పాల్గొన్నారు

## దేశ చరిత్రలో నిలిచే నిజమైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త.



ముస్లీం మైనార్టీ సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి యావత్ రాష్ట్ర ముస్లీంలందరూ రుణపడి ఉంటారని 66వ వార్డు కార్పొరేటర్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహ్మద్ ఇమ్రాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా వచ్చే నెల 1వ తేదీ నుండి ముస్లీం మైనార్టీలకు షాది తోఫా, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కళ్యాణ్ కానుక ద్వారా సుమారు 1లక్ష రుపాయలు అందిస్తున్న శుభసందర్భంగా 66వ వార్డు పరిధి కొత్త గాజువాక ప్రధాన కూడలి వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం కార్పొరేటర్ ఇమ్రాన్, మైనార్టీ సెక్రటరీ ఎస్ఎండీ గౌస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలందరి తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు ధర్మాల శ్రీనివాస్, శ్రీమతి అలియా నురాని, దుబాయి భాషా, పెదిరెడ్ల ఈశ్వరరావు, రెహ్మన్ భాయ్, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెదలబుడు పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరిన పాలక వర్గం

అరకులోయ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ పరిదిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని సోమవారం పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో పాలకవర్గం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరారు. పెదలబుడు సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకుని కలెక్టర్ సుమిత్ కుమార్ ను ప్రత్యేకంగా కలుసుకుని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమిత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరామన్నారు. కలెక్టర్ ను పాలకవర్గం సభ్యులతో కలుసుకుని ఇక్కడి సమస్యలను వివరించినట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మ్యూజియం నుండి వచ్చే ఆదాయంలో 30 శాతం ఆదాయంను పంచాయతీకి కేటాయించాలని కోరామన్నారు. స్థానిక గిరిజన మ్యూజియం ఎదురుగా నిర్మించిన వ్యాపార సముదాయం లోని దుకాణాల అద్దెను మూడు వేల రూపాయిలకు తగ్గించాలని, క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియంను నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్లు సర్పంచ్ దాసుబాబు తెలియజేసారు. పెదలబుడు పంచాయతీ పరిదిలో ఉన్న పర్యాటక శాఖలో ఖాళీలు భర్తీ చేసే సమయంలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని కోరామన్నారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు లేక పంచాయతీలో కనీసం చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నామని, పన్నుల రూపేలా రావాల్సిన బకాయిలు కూడా లేవని కలెక్టర్‌కు తెలియజేసినట్లు సర్పంచ్ చెప్పారు. పంచాయతీ పారిశుధ్య పనులకు సంబందించి మినీ జేసిబి ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా కేటాయించాలని కోరామన్నారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు సర్పంచ్ దాసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## పందుల బెడదపై జీవీఎంసీ కమిషనర్ సార్ స్పందించరూ





గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో ఎక్కడపడితే అక్కడ పందులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా ఈ పందుల బెడద 66వ వార్డులో అన్ని ప్రాంతాల్లోనూ అత్యధికంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. జనారణ్యంతో పాటు పందులను కూడా కలిపి ఉంచటంలో కీలక భాగస్వామ్యం కల్పిస్తుంది మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ). వార్డులో పందులు బెడద చాలా ఎక్కువగా ఉందని కార్పొరేషన్ ఏర్పడిన మొదటి కౌన్సిల్‌లో వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ప్రస్తావించి అలాగే తదుపరి సభల్లో కూడా పలుమార్లు ప్రస్తావించిన కూడా జీవీఎంసీ నుండి ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. స్కూల్స్‌కి వెళ్ళే చిన్నారుల పైన, వాహనదారుల పైన, బాటసారులపైన దాడి చేస్తూనే ఉన్నాయి. ఇటీవల నలుగురు చిన్నారులపై దాడికి యత్నాంచగా స్థానికులు రక్షించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి పందులు నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఉక్కు ఉద్యమానికి ఊపిరిపోసిన కాకి గోవిందరెడ్డి

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



సోమవారానికి 578వ రోజుకు చేరిన ఉక్కు ఉద్యమానికి 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఊపిరిపోశారు. తమ స్వగ్రామ మైన తుంగ్లాం నుండి భారీ బైకు ర్యాలీగా పెద్ద ఎత్తున యువత, గ్రామ పెద్దలు ఆయనతో పాటూ తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా ఉక్కు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలి వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షలుకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు, నిర్వాశితులు 558రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నా కేంద్రం చలించకపోవడం తనను కలిచివేసిందని అందుకే ఈ ర్యాలీకి శ్రీకారం చుట్టామని చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఊపిరి పోసుకున్న విశాక స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతీ ఒక్క ఆంధ్రుని పై ఉందన్నారు. కార్యక్రమంలో ఉక్కు అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాస్, విల్లా రామ్మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలంలో రికార్డుస్థాయిలో భవానీమాలలు

నక్కపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో పలుగ్రామాలకు చెందిన భవానీభక్తులు సోమవారం రికార్డుస్థాయిలో దుర్గాభవానీ అర్ధమండల దీక్షలు చేపట్టారు. మండలంలోని ఉపమాక, అయ్యన్నపాలెం, కొర్రవానిపాలెం, మనబానవానిపాలెం, సీతంపాలెం, తీనార్ల, సారిపల్లివానిపాలెం, ఎన్‌నర్సాపురం తదితర గ్రామాలకు చెందిన వందలాదిమంది దుర్గాభవానీ అర్ధమండలదీక్షలు చేపట్టారు. గురుభవానీలు దవరసింగిరాంబాబు, తంగెళ్ళనానాజీ, అప్పారావు ఆధ్వర్యంలదీక్షాపరులు కూడా మాలధారణ చేసారు. ఈసందర్భంగా గురుభవానీలు మాట్లాడుతూశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చాలా ఎక్కువమంది నవరాత్రి దీక్షలు చేపడతారనిచెప్పారు. హిందూధర్మపరిరక్షణలో భవానీ దీక్షాపరులు ఎంతో ప్రముఖపాత్ర పోషిస్తున్నారనిచెప్పారు. అనంతరం పురవీదుల్లో దీక్షాపరులు చేపట్టిన శోభాయాత్ర పలువురిని ఆకట్టుకుంది.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అనూరాధ

పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఈనెల 10వతేదీన ఇందిరాగాంధీ మున్సిఫల్ స్టేడియం విజయవాడలో జరిగిన త్రోబాల్ 3వ జూనియర్ రాష్ట్రస్థాయిపోటీలలో ఉత్తమప్రతిభకనపరచిన పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలో ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎ అనూరాధ జాతీయస్థాయిపోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిఫాల్ భానుమూర్తి తెలియచేసారు. ఈనెల 22నుండి 25వరకూ జరగనున్న జాతీయస్థాయిపోటీలలోఅనూరాధ పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతిభకనపరచిన విద్యార్థిని అనూరాధను విద్యాసంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రసాద్, శీనివాస్, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## టాప్‌రేట్‌లో టమోటాలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



టమోటాలు రైతుభజార్లలో కిలో రూ60ధరగా ప్రస్తుతం అమ్మకాలు జరుగుతున్నాయి. గత మూడురోజుల క్రిందట కిలో రూ25గా హోల్‌సెల్‌ధరలలో అమ్మకాలు జరిగినట మోటాలు ఉన్నట్టుండి కిలో రూ60గా ధరలు అమాంతంగా పెరిగాయి. రిటైల్‌మార్కెట్లు వీది కూరగాయల దుకాణాల వద్ద కిలోరూ80గా అమ్మకాలు చేస్తున్నారు. కొనుగోలు దారులు టమోటాలు కూరల్లో అవసరం మేరకు సామాన్యులు పావుకేజీతరహాలో కొనుగోళ్ళు చేస్తున్నారు. ఉల్లిపాయలు మాత్రం రైతుభజార్లలో కిలో రూ20అలాగే3కిలోలు రూ50గా ప్రస్తుత ధరలు నిలకడగా ఉన్నాయి.

## ఉప్పునీటి రొయ్యల చెరువులపై జెడి విచారణ

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



నిభందనలకు విరుద్దంగా ఉప్పునీటి రొయ్యల చెరువులకు అనుమతులు ఇస్తున్నారనిదీంతో త్రాగు నీరు భూగర్భజలాలు, వ్యవసాయ సాగుభూములు కలుషితం కావడంతోపాటుగా ఎడతెరిపి లేకుండా కురిసే వర్షాలసమయంలో గజపతినగరం పూర్తిగాజ లమయం అయిపోతుండంతో గ్రామస్థులు ఎదుర్కొం టున్న ఇబ్బందులు కడువర్ణనాతీతంగా నెలకొన్నా యని గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్లచర్యలు తీసుకోవాలంటూ స్పందనలో గ్రామస్తుడు ఏడిదసురేష్ జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుమేరకు సోమవారం మత్స్యకార జెడి లక్ష్మణరావు,డి విజయకృష్ణ విచారణకు విచ్చేసారు. సమస్యపై స్పందన పిర్యాదుదారుడు ఏడిదసురేష్‌తోమాట్లాడారు. పైకారణాలు సురేష్ వివరించి విపులంగా చెప్పడంతో అక్కడపరిస్థితులను పరిశీలించారు. విచారణాంశాలు జిల్లాకలెక్టర్‌కు నివేదికగాఅందచేయనున్నట్లు అధికారులు తెలియచేసారు.

## వీనులవిందుగా గరుడసేవ



సింహాచలం ప్రభాతవార్త :

సింహాగిరిపై కొలువుతీరివున్న వరహాలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం గరుడసేవ ఉత్సవంను భక్తులు వైభవంగా జరిపించారు. స్వామికి సుప్రభాతసేవ, అభిషేకం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పించారు. గోవిందరాజు సన్నిధిలోని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గరుడాళ్వార్ మండపంలోని వేదికపై దేవతామూర్తులను అధిష్టింపజేశారు. సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పుణ్యాహవచనం పూజలు చేవారు. వేదమంత్రాలతో స్వామి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. తర్వాత గరుడ వాహనంపై స్వామి ఉత్సవమూర్తిని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## సింహాద్రినాథునికి రెండు ఎ.సి.లు విరాళం

సింహాచలం ప్రభాతవార్త



సింహాద్రినాథునికి విశాఖపట్నం చెందిన అచంట.వెంకట గణేష్ సుమారు ఒక లక్ష రూపాయలు విలువ చేసి రెండు ఎ.సి.లను సహయ కార్యనిర్వహిణాధికారి అందజేసారు. విశాఖ స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డి.డి. రూపేణా విరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది.

## ఎర్రవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం ఎర్రవరంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు, మాజీ డిసిసిబి ఛైర్మన్ యు.సుకుమార్ వర్మ సోమవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ది గురించి వివరించారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎర్రవరం గ్రామంలో అంగన్వాడి స్కూల్‌నందు చిన్న పిల్లలకు ఎమ్మెల్యే చేతులమీదుగా స్కూల్ బ్యాగుల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, మండల ఎంపిపి కోనా బుజ్జి సర్పంచ్ పిన్నమరాజు వాసు, ఎమ్‌టీసీ రావి నాగలక్ష్మీ, శోభన్‌బాబు, జెడ్‌పిటీసీలు లాలం రాంబాబు, నర్మల కుమార్, భీమిని వెంకటేశ్వరరావు, పంచదార్ల పైడిరాజు, గొర్లి రామజోగి, రెడ్డి దేముడు, కొమ్మోజి ఈశ్వరరావు, తోట వెంకటేష్, యలమంచిలి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యేకు తెలుపుతున్న బాధితులు

అచ్యుతాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం హరిపాలెం, తిమ్మరాజు పేట, మునగపాక గ్రామాలకు చెందిన రోడ్ల విస్తరణలో స్థలాలు, ఇళ్లు, షాపులు కోల్పోయిన యాజమాన్యం సోమవారం యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజును కలసి రోడ్ల విస్త రణలో నష్ట పరిహారం పెంచి 100 అడుగులు మాత్రమే తీసుకొని నష్ట పరిహారం పెంచాలని బాదితులు కోరారు.

## ఖాజీపాలెంలో గ్రామ సభ



అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలో ఖాజీపాలెం పంచాయతీలో ఎన్ఆర్‌జిఎస్ పనులపై సోమవారం పీలా నరసింహారావు ఆధ్వర్యంలో సంబందించిన అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్‌జిఎస్ నిదులతో గ్రామానికి ఉపయోగపడేలా పనులు చేయాలని సభ్యులతో తీర్మానం చేసుకున్నారు.

## 'బాదుడేబాదుడు' కాదు.. కడుపుమంటతో 'వాగుడే వాగుడు'

### 'కళ్యాణమస్తు'కై సిఎం చిత్రపట పాలాభిషేకంలో ఎంపిపి రమేష్

కొయ్యూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త



వైసిపిఅమలుచేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేని టిడిపినేతలు కడుపుమంటతో 'బాదుడేబాదుడు' పేరుతో గ్రామాల్లో 'వాగుడేవాగుడు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి బడుగురమేష్ ఎద్దేవాచేసారు. రాష్ట్రప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకానికి శ్రీకారంచుట్టిన నేపధ్యంలో సోమవారం మండలకేంద్రంలోని మండలపరిషత్‌కార్యాలయంలో సిఎంజగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ-టిడిపిప్రభుత్వం గతంలో 600హామీలుతో గద్దెనెక్కి 6హామీలను కూడా నెరవేర్చలేకపోయారన్నారు. కాని వైసిపిప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక సిఎంజగన్ 99శాతం హామీలను నెరవేరుస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బడుగు,బలహీన ఇలా అన్నివర్గాలకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. అన్నివర్గాల్లో ఆర్థికంగా వెనకబడినవారికి వైఎస్ఆర్‌కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా పథకాల అమలుద్వారా వారికి ఆర్థికసాయాన్ని అందజేసి వారికుటుంబాల్లో వెలుగులు నింపడమే ఈ సిఎంజగన్ లక్ష్యమన్నారు. వైసిపిఅధికారంలోనికి వచ్చిన మూడేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తున్నాయని, మరి గతంలో అన్నిఏళ్లు అధికారంలోఉన్న మిగతాపార్టీలు ఏ అభివృద్ధి చేసాయో? చూపిం చాలన్నారు. అన్నక్యాంటీన్‌లు ఒక్కరోజు నడిపేస్తే పేదవాడి కడుపునిండిపోతుందా?అని ఆయన ప్రశ్నించారు. సిఎంజగన్ కరోనాకష్టకాలంలో రెండుసంవత్సరాలపాటు పేదలకడుపు నింపారని గుర్తుచేసారు. గతమూడేళ్లలో వైసిపిచేసిన అభివృద్ధిని,సంక్షేమాన్ని తాము చూపిస్తామని, గతంలో రాష్ట్రాన్నిపాలించిన పార్టీలు చేసిన అభివృద్ధి ఎక్కడుందో? చూపించాలని సవాల్ విసిరారు. గ్రామాల్లో వైసిపికి వ్యతిరేకతలేదని, అది కేవలం టిడిపినేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రమేనన్నారు. మండలంలోనూ,నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ ఇక టిడిపి పనైపోయిందని, దీనితో ఉనికిని చాటుకోవడానికి టిడిపినేతలు ఆరాటపడుతున్నారన్నారు. మండలంలో ఛరిష్మాగల టిడిపినేత ఒక్కరైనా ఉన్నారా?అని ప్రశ్నించారు. కొత్తబిచ్చగాడు పొద్దెరగడు'అన్నచందంగా ఇటీవల కొంతమంది కొత్తటిడిపినేతలు ఉనికికోసం నానాహైరానా పడుతున్నారన్నారు. వారికి పూర్తిగా మండలసమాచారం కూడా తెలియదని ఎద్దేవా చేసారు. అనవసర ఆరోపణలుచేస్తూ తమ జోలికొస్తే ఖబర్దార్'అంటూ టిడిపినేతలను హెచ్చరించారు. జన్మభూమి కమిటీలలాగ తమ వాలంటీర్లు ఎక్కడా దోచుకోలేదన్నారు. వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు మాట్లాడుతూ-టిడిపి కార్యకర్తలకోసం పుట్టిన పార్టీఅయితే, వైసిపిప్రజలకోసం ఆవిర్భవించిన పార్టీఅని గుర్తుచేసారు. మరలా జగన్‌ను సిఎంగా అందలమెక్కించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపిఎంపిపి అంబటినూకాలమ్మ, మహిళానేత కొప్పురాజులమ్మ, ముసిలినాయుడు, ఎంపిటిసి పీలాభవాని, సర్పంచ్ సోమన్నదొర, పాటిశేఖర్, తాతారావు, తాతారావు, సద్దాసావిత్రి, ఎంపిటిసి మల్లిఖార్జున్, రాజేంద్రపాలెం వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం ఉదారత, విద్యార్థులకు టివి, వాలీబాల్ కిట్లు

కొయ్యూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త



మండలంలోని మంప గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాలలో నూతనంగా హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన జర్తా సత్తిబాబు తన సొంత నిధులతో విద్యార్థులకు రూ.20వేల విలువచేసే టెలివిజన్,వాలీబాల్‌కిట్లు అందించారు. హెచ్ఎం జర్తా సత్తిబాబు ఉధారతాభావాన్ని పాఠశాల ఉపాధ్యాయులు జలుమూరి గణబాబు, ఇంగువరవి, మాకాడ నర్సింహమూర్తి, తూబెశ్రీనివాసరావులతోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలకమిటీపెద్దలు కొనియాడుతున్నారు.

## నాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని బలోపేతం చేద్దాం-గెడ్డం బుజ్జి పిలుపు

పాయకరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



నాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేద్దాం అంటూ జనసేన పార్టీ సీనియర్‌నాయకులు గెడ్డంబుజ్జి నియోజకవర్గ జనసైనికులకు పిలుపు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటనియోజకవర్గం 4మండలాలలో గతనాలుగురోజులుగా జనసేనపార్టీ కార్యకర్తలు నాసేనకోసం నావంతు కార్యక్రమంగెడ్డంబుజ్జి సూచనలు ఆదేశాలతో నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలోని గుంటపల్లిగ్రామంలో గెడ్డంబుజ్జి జనసైనికులకు నాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని ప్రజల్లోనికి విస్తృతంగాతీసుకువెళ్ళాలని ఇందుకు జనసైనికులు పూర్తిగా శ్రమించాలని అలాగే పార్టీపటిష్టవంతంగాచేసేందుకు తమవంతు కృషిచేయాలని గెడ్డంబుజ్జి ఈసందర్భంగా కోరారు. అనంతరం పార్టీనాయకులు కార్యకర్తలు తమవంతుగా వారివారి ఎకౌంట్లునుంచి విరాళాలుగా అందచేసినాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గెడ్డంచైతన్య,జగ్గన్నదొర, పల్లిదుర్గారావు, శివలంకనాగమల్లి, ఆచంటిదొర, అరట్లకోటగ్రామసర్పంచ్ అప్పలనర్స,రాజు, రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం విద్యార్థులు పతకాల పంట

చోడవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త



జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగ విద్యార్థులు పతకాల పంట పండించారు. సెప్టెంబరు పదో తేదీన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరవాడలో జరిగిన అనకాపల్లి జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణకేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వదద్ద యోగ విద్యనభ్యసిస్తున్న ఏడుగురు విద్యార్థులు పతకాలు సాధించారు. 9 నుంచి 14సంవత్సరాల బాలుర విభాగంలో వీ.హరిదుర్గ బంగారు పతకం, వీ.పూర్ణచంద్ర సిల్వర్ పతకం, బీ.చాణిక్య బ్రౌంజ్ మెడల్ మరియు 14-18 సంవత్సరాల బాలుర విభాగంలో జి.లయవర్ధన్ బంగారు పతకం, పీ.పవన్‌కుమార్ సిల్వర్ పతకం, ఏ.హేమంత్ కుమార్ బ్రౌంజ్ మెడల్ మరియు18సంవత్సరాల వయసు పైబడి విభాగంలో కొట్టాపు హరికిరణ్ బంగారు పతకం, సాధించి వచ్చే నెల అక్టోబరు గుంటూరులో జరగబోయే రాష్ట్రస్థాయి యోగ పోటీలు ఎంపికైనట్టు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. వీరిని పసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ యోగ టీచర్ బోగవిల్లి గణేష్ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి అప్పారావు పడమట రాజు అభినందించారు.

## గిరిజన సంక్షేమ శాఖలో డీఎస్సీ, ఆరోగ్య సిబ్బందిని నియమించండి

### రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ రవిబాబును కోరిన ఎస్టీ ఎంప్లాయిస్, టీచర్స్ యూనియన్

అరకులోయ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటిడిఏ పరిదిలో గల గిరిజన సంక్షేమ శాఖ లో స్పెషల్ డీఎస్సీ, ఆరోగ్య సిబ్బందిని నియమించాలని ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ మరియు టీచర్స్ యూనియన్ నాయకులు సోమవారం అరకులోయ కు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును వినతి పత్రం ద్వారా కోరారు. ఏఎస్ఆర్ జిల్లా పాడేరు ఐటిడిఏ పరిదిలో గిరిజన సంక్షేమ శాఖ లో ఖాళీగా ఉన్న ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల (టిడబ్ల్యూ) లో ఉపాధ్యాయ పోస్టులు, ఆరోగ్య సిబ ్బంది, భాషా విద్యా వాలంటీర్లను నియామకం కొరకు చర్యలు తీసుకోవాలని, జిఒ నెంబర్ 3 ని పునరుద్దరణ కొరకు కృషి చేయాలని ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును కోరినట్లు ఈ సందర్భంగా ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి నందో, టీచర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి పి నారాయణ, బుజ్జిబాబు, రామచందర్ లు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. అదేవిదంగా అరకులోయ, యండపల్లివలస, అరుకు ప్రాంతాల్లో 1 బై 70 భూభదలాయింపు నిషేద చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న 15 మంది గిరిజనేతరులపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేసి, ఆ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం స్వాధీన పర్చుకునేలా చేయాలని కోరామన్నారు. ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును కలిసిన వారిలో ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్, టీచర్స్ యూనియన్ నాయకులు ఉన్నారు.

## విశాఖ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



భీమునిపట్నం, సెప్టెంబర్12 ప్రభాతవార్త

యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాధిక, గోతి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా తురగా సాయి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా టి.ఎస్.వి. ప్రసాదరావు, ట్రెజరర్‌గా వైకే ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ (ఆర్గనైజేషన్) అడపాల శంకర్రావు, జాయింట్ సెక్రెటరీ (టెక్నికల్) బి.మోహన్ కుమార్ మెంబర్స్‌గా డి.స్వాతి డి.పుష్పలత, కే.సతీష్, ఎన్.వినయ్ కుమార్, ఎన్నికైనట్లు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. అధ్యక్షులు సాయి నాగేశ్వరావు మాట్లాడుతూ ఇది రాష్ట్ర యోగసన క్రీడా సమాఖ్య యువజన, క్రీడా మంత్రిత్వశాఖ ద్వారా గుర్తింపు పొందినదని తెలిపారు. ఈ కమిటీలో వివిధ యోగా అసోసియేషన్లకు సంబంధించిన సంస్థల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ త్వరలో జిల్లా వేదికగా యోగాసనా స్పోర్ట్స్‌కు సంబంధించి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని వేదిక, తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.

## రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు... ఇబ్బందులు పడుతున్న ప్రజలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గ పరిధిలో తగరపువలస సచివాలయం పరిధిలో గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకారణంగా ఎన్‌హెచ్-16కి ఆనుకొని ఉన్న ఇరువైపులా సర్వీసు రోడ్డు మొత్తం ప్రజలకు నరకప్రాయంగా మారిందని వంతెనకు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో కాలువలు ఉన్నప్పటికి పూడికలు తీయించకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మోకాళ్లవరకు మురుగు నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ నీటిని సంగివలస చెరువులోకి మళ్లించటానికి అవకాశం ఉన్నా సరే అధికారులు పట్టించుకోవడం లేదని సర్వీస్ రోడ్డుకు ఆను కుని నివసిస్తున్న పూరి గుడిసెలలోకి చేరడం వలన వారు రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామని బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్పందనలో వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందని తెలి పారు. కురుమెళ్ల వెంకటేశ్వరరావు, పెదగాడ విజయమంగవేణి పి.చిన్నారావు సూర్యకిరణ్ పాల్గొన్నారు.



## అన్న సంతర్పణ

ఆనందపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ పరిధి ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకొని భారీగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గుండు చిన్నబాబు ఐటిడిపి కోఆర్డినేటర్ మరుపల్లి సురేష్ బాబు ముదిలి చిన్నయ్య పాత్రుడు తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ మరుపల్లి సాయి జ్ఞానేశ్వర్ లోకేష్ యోజన ఫౌండేషన్ కార్యదర్శి పి.సంతోష్ గుండు రోహిత్ బాలు తరుణ్ చందు రాము పాల్గొన్నారు.

## జీ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శశి విజయభేరి



భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

జీ అడ్వాన్స్‌డ్ -2022 పరీక్షా ఫలితాల్లో శశి విశాఖపట్నం క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. వివిధ కేటగిరీల్లో వి.సాత్విక్‌కు ఆలిండియకా 674వ ర్యాంక్, కె.జ్ఞానేశ్వర్ ఆలిండియా 725వ ర్యాంకు, పి.కార్తికేయ వర్మ ఆలిండియా 893వ ర్యాంకు, కె.వెంకట జ్ఞానేశ్వర్ ఆలిండియా 1046వ ర్యాంకు, కె.మధుసూధన రావు, ఆలిండియా 1091వ ర్యాంకు, జి.సాయికృష్ణ ఆలిండియా 1318వ ర్యాంకు, ఎస్.విష్ణువర్ధన్ ఆలిండియా 2740వ ర్యాంకు ఎంఎల్ఎస్ చంద్రగణేష్ ఆలిండియా 3568వ ర్యాంకు సాధించారని అన్నారు. జాతీయ స్థాయిలో తక్కువ మంది విద్యార్థులతో తమ విశాఖపట్నం క్యాంపస్ ఈ ఫలితాలను సాధించారని ప్రణాళి కాబద్ధమైన కోచింగ్ వలనే ఇది సాధ్యపడిందని శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ అన్నారు. ఈ ర్యాంకర్లను కరస్పాండెంట్ మేకా క్రాంతి అభినందించారు.

## చిట్టివలస ఎస్పీఎంఎఫ్‌సీ జట్టుపై వైజాగ్ ఎస్ఆర్‌కెఎఫ్‌సి విజయం

### ప్రతి మండల కేంద్రంలో ఫుట్‌బాల్ మైదానం -తగరపువలసలో గేలరీతో మరో ఫుట్‌బాల్ గ్రౌండు -ఏలూరు ఎంపీ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త




ఫుట్‌బాల్ క్రీడను రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రతి మండల కేంద్రంలో ఒక ఫుట్‌బాల్ మైదానం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్ చెప్పారు. గతవారం రోజులుగా చిట్టివలస ఫుట్‌బాల్ మైదానంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి చిట్టివలస పోలమాంబ ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షులు అక్కరమాని చినబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న అక్కరమాని అప్పలనాయుడు స్మారక ఉత్తరాంధ్ర ఫుట్‌బాల్ ఆహ్వాన పోటీల ముగింపులో విజేతలకు ఆయన కప్పులు అందించారు. ఈ సందర్బంగా శ్రీధర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు రెండు శాతం ఉద్యోగులు ఖచ్చితంగా అమలు చేయిస్తామన్నారు. జిల్లాలో ఫుట్‌బాల్‌కు మళ్ల పునర్ వైభవం సాధించేందుకు జిల్లాలో ముఖ్యంగా చిట్టివలసలో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్కరమాని చినబాబు ఫుట్‌బాల్ క్రీడపై ఎంతో అభిమానంతో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. చిట్టివలస ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన కోరారు. కడగిరి శ్రీధర్ కృషితో తప్పకుండా జిల్లాలో ఫుట్‌బాల్ అభివృద్ధి సాధిస్తుందన్నారు. జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మునిశ్రీనివాసరావు సివి రామ పందిరి శ్రీనివాసరావు అక్కరమాని రామునాయుడు, అక్కరమాని వెంకటరావు పాల్గొన్నారు. రసవత్తరంగా సాగిన ఫైనల్స్‌లో చిట్టివలస ఎస్పీఎంఎఫ్‌సీ జట్టుపై విశాఖపట్నం రెల్లి వీధి ఎస్ఆర్‌కెఎఫ్‌సీ జట్టు ఫినాల్లీ కిక్‌లలో రెండు గోల్స్‌తో విజయం సాధించింది. రెల్లి వీధి జట్టు గోల్ కీపర్ కె.అరవింద్ అద్భుత ఆటతో విజయం సాధించింది. రెల్లి వీధి జట్టు సారపల్లి చిన్నారావు, కుమార్ ఖచ్చింగా షూట్ చేశారు. విజేతలకు కప్పులను అక్కరమాని వెంకటరా, కుడగిరి శ్రీధర్ అందజేశారు. జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అక్కరమాని చినబాబు టోర్నీ విజయవంతంకై అందరి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రిఫరీలు పంగిన శ్రీనివాసరావు, సుధాకర్ బృందానికి కృతజ్ఞతలు చెప్పారు. భీమిలి నియోజకవర్గం వెల్ఫేర్ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, కె.చంద్రశేఖర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీ లెక్కింపును సోమవారం నిర్వహించారు. 14 రోజులకు గాను రూ.16,73,278/- బంగారం 04-165 మిల్లీ గ్రాములు, వెండి-215 గ్రామలు, యుఎస్ఏ డాలర్స్-133, యూఏఈ థిరవమ్స్-5 వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టి.ఆర్. చోళన్ తెలిపారు. ఈ యొక్క హుండీ లెక్కింపునకు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా వి.వసంతకుమార్ వచ్చారు. జి.గోవింద రెడ్డి, డి.ఎస్.ప్రసాద్ ఈ.అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తం : ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో 19వ వార్డు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పెద జాలరిపేటలో పర్యటించారు. ఈ ప్రాంతంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకు పోయి వుండటంతో అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెప్పడంతో ఆయన అధికారుల తీరుని తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే పారిశుధ్య సమస్యని పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ నోల్లి నూకరత్న, జోన్-1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, తెడ్డు రాజు, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రేసపువానిపాలెం 24వ వార్డు, శ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవం సందర్భంగా విక్టరీ బాయ్స్ రేసపు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమం 3000 మందికి పైగా భారీ జనసం ద్రంలో జరిగినది. ఈ కార్యక్రమంలో రేసపు అశోక్ రెడ్డి, పిలక అప్పల రెడ్డి, దుంప చిన్న, ఆల పన కార్తి, కిరిటి, కౌశిక్, వాసు పొట్నూరు, జగదీష్ పొట్నూరు పాల్గొనడం జరిగినది.

## 14న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

యలమంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14న వరుణ్ మోటార్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువతీ యువకుల పాల్గొనవచ్చునని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ట్యాంకర్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి

యలమంచిలి, సెప్టెంబర్12 ప్రభాతవార్త



యలమంచిలి జాతీయ రహదారిపై సోమవారం పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ట్యాంకర్‌ను రాజమండ్రి నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న ఇసుక లారీ ఢీకొట్టడంతో ఇసుక లారీలో ఉన్న డ్రైవర్ సంపుకు గాయాలు కాగా అందులో ఉన్న క్లీనర్ విక్రమ్(19) బహల్పూర్ గ్రామం చెందిన వ్యక్తికి గాయాలు కావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం కేజీహెచ్ తరలించామని చికిత్స పొందుతూ విక్రమ్ మరణించాడని రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెద్దేరు ద్వారా పలుమార్లు నీరు విడుదల

మాడుగుల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా సోమవారం పలుమార్లు నీరు విడుదల చేశారు. ఉదయం 5గం.ల నుంచి సాయంత్రం 6 గం.ల వరకు మూడు విడతలగా 2000కి పైగా క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా సోమవారం ఉదయానికి 136 మీటర్లకు చేరుకోవడంతోపాటు జలాశయం వద్ద ఐదు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై 805 క్యూసెక్కుల నీరు జనసేన చేరింది. మరలా అంతే మొత్తాన్ని విడుదల చేశారు. తదుపరి ఉదయం 8 గం.లకు మరో 640 క్యూసెక్కుల నీరు విడుదల కాగా సాయంత్రం 6 గం.లకు మరల 640 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## సృజన వాణి ద్వారా స్కాలర్ షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం



మాడుగుల సెప్టెంబరు 12 ప్రభాతవార్త

సృజన వాణి స్వచ్ఛంద సంస్థ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులను అందించేందుకు దరఖాసులు ఆహ్వానిస్తుంది. ఈ సందర్భంగా సృజన స్కాలర్‌షిప్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ వ్యక్తి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి అంటే విద్య అనేది చాలావసరమని, అయితే చాలా మంది విద్యార్థులు ప్రతిభ వున్నప్పటకి ఆర్థికంగా వెనుకబాటుచేత తక్కువ చదువులకే పరిమితమైపోతున్నారన్నారు. సృజనవాణి స్వచ్ఛంద సంస్థ చదువుపై ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారినీ సృజనవాణి స్కాలర్‌షిప్ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లొమో, నర్సింగ్, సోషల్ వెల్ఫేర్ కోర్సులలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హెచ్‌టిటిపిఎస్://స్కాలర్‌షిప్. సృజనవాణి.ఓఆర్‌జి అనే వెబ్‌సైట్లో ఈ నెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను మౌఖిక, వ్రాత పరీక్ష, విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందని సృజనవాణి స్కాలర్‌షిప్ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు. చెగ్ ఇండియా కంపెనీ సిఎస్ఇర్ ద్వారా గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు.

## గురుకుల కళాశాల ఇంటర్ ప్రవేశాలకు 245 సీట్లు పెంపు : ఐటిడిఏ పీఓ

పాడేరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలోని గురుకులం కళాశాలలో ఇంటర్మీడియట్ (ఇంగ్లీషు మీడియం) ప్రథమ సం.లో 245 సీట్లు పెంచడం జరిగిందని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ సోమవారం తెలిపారు. మెరిట్ జాబితాను ఐటిడిఏ కార్యాలయం, గురుకులం సెల్, సంబంధిత కళాశాలల వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. మెరిట్ ఆధారంగా బాలికలను కళాశాల ప్రథమ సం. ప్రవేశాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. బాలికల కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు సంబంధిత కళాశాల నోటీసు బోర్డులో ఉన్న ఎంపిక చేసిన జాబితాను పరిశీలించి కళాశాలల్లో చేరాలన్నారు. పెంచిన సీట్లు గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ప్రతి బుధవారం భూ పరిష్కార వేదిక

గోలుగొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గొలుగొండ మండలంలోగల భూ సమస్యలు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజల సౌకర్యార్థం ప్రతి బుధవారం గోల్కొండ తహశీల్దార్ కార్యాలయంలో పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నామని గొలుగొండ తహశీల్దార్ జి.ఆనందరావు తెలిపారు. మండల పరిధిలో గల సమస్యలను గుర్తించి పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. కావున మండలంలో గల రైతులందరూ భూసమస్య పరిష్కార నిమిత్తము ప్రతి బుధవారము తహశీల్దార్, గొలుగొండ వారి కార్యాలయంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2గం.లు వరకు భూ సమస్యలకు సంబంధించిన సమస్యల కొరకు సంబంధిత రికార్డులతో దరఖాస్తు చేసుకున్నట్లయితే మా పరిధిలో అయ్యే ప్రతి భూ సమస్య పరిష్కరిస్తామని తెలియజేయడమైనది.

## రేపు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతాభివందన కార్యక్రమం

జి.మాడుగుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు వికలాంగులు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన ఆడపిల్లలు వివాహం సందర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటివరకూ 98.55 శాతం హామీలను అమలు చేశారని దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం, సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు, చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు.



## రైతులకు రాజ్మా చిక్కుళ్లు పంపిణీ

జి.మాడుగుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గడుతూరు పంచాయితీ రైతులకు రాజ్మా చిక్కు ళ్లు పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ శ్రీమతి అప్పలమ్మ గుడుతూరు వ్యవసాయాధికారి లకే నందగోపాల్ పాత్రుడు స్థానిక వైసీపీ నాయకులు కె.చంద్రపతి బి.మత్స్యరాజు ఎన్.లక్ష్మినాయుడు, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

## సుధాకర్‌కు ఆర్థిక చేయూత అందించిన సహచర పూర్వ విద్యార్థులు

### రూ.10,500 నగదు, కిరాణా సరుకుల అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కవిటి మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన యర్ర సుధాకర్ మృతి పట్ల సహచర పూర్వ విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా మూత్ర వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బొరి వంక హైస్కూల్ 1989 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితుడు మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మిత్రులంతా సమకూర్చిన రూ.10,500 సుమారు ఐదు వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పూర్వ విద్యార్థి వైస్ ఎంపిపి పూడి నేతాజీ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు హరి, షణ్ముఖ గోపాలకృష్ణలు సుధాకర్ కుమారుడుకు అందజేశారు. సహచర పూర్వ విద్యార్థి శివప్రసాద్ పిలుపుతో మిత్రులంతా స్పందించడం అభినందనీయం అని పేర్కన్నారు. లక్ష్మణ్ జెన్నా చిరంజీవులు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఇతర రాష్ట్రాలలో దేశాలలో ఉన్న విద్యార్థులు ఫోన్ పే ద్వారా అందించిన మొత్తాన్ని వారి కుటుంబానికి మా విద్యార్థుల తరపున అందించడం అభినందించ దగ్గ విషయమన్నారు. మా అప్పటి 1989 విద్యార్థులందరికీ నేతాజీ కృతజ్ఞతలు తెలిపారు.

## గొడుగు మామిడిలో శ్రీ సీతారామాలయానికి భూమి పూజ

జి.మాడుగుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని గొడుగు మామిడి గ్రామంలో సోమవారం నాడు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10 లక్షల నిధులతో శ్రీ సీతారామ ఆలయం నిర్మాణం కొరకు శ్రీ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వ హించామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వర రాజు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా ఐదు దేవాలయాలు నిధులు వెచ్చించడం జరిగిందని దేవాలయాలన్నీ నాలుగు నెలలు శ్రీ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ బాధ్యతలు పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే పూర్తయిన దేవాలయాలకు విగ్రహాలను కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఆలయ నిర్మాణ బాధ్యతలు సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ ఎం.మత్స్యరాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నీలకంఠం, గంగా చారి నేతృత్వంలో నాలుగు నెలల లోపు ఆలయ నిర్మాణం పనులు పూర్తి అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్ని కుమారి, సమరసత సేవా ఫౌండేషన్ సహాయ కన్వీనర్ జానకాని వెంకటగిరి, మహిళా కన్వీనర్ లక్ష్మి, వివిధ మండలాల ఆధ్యాత్మిక సంస్థలు, గురువులు, భక్తులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

నర్సీపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



స్పందన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆర్డిఓ భవాని శంకర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆర్డీవో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. పింఛన్లు సదరం సర్టిఫికెట్లు కోసం 27 ఫిర్యాదులు వచ్చాయి. ఆయా శాఖల అధికారులు స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలని పరిష్కారానికి వీలు పడని సమస్యలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు తహశీల్దారు రమణ ఆర్ అండ్ బి డి.వేణుగోపాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన మందులు తిని గొర్రె మృతి

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

భీమిలి మండలము దాకమర్రిలో కాలం చెల్లిన మందులు తిన్న ఓ గొర్రె సోమవారం మృతి చెందింది. కొంకి అప్పలనాయుడు అనే రైతు మూడురోజుల కిందట తన గొర్రెకు నీరసంగా వుందని స్థానిక పశు వైద్యశాలకు తీసుకుని వెళ్లగా కాలం చెల్లిన మినరల్ మిక్చర్‌ను ఇచ్చారు. దీన్ని ఆ గొర్రెకు తినిపించగా అది తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినది. దీంతో రైతు ఆ ప్యాకెట్‌ను పరిశీలించగా ఈ ఏడాది రెండో నెలకే కాలం చెల్లినట్లు తేలింది. దీంతో బాధిత రైతు డాక్టర్ వద్దకు వెళి ఈ విషయమై ప్రశ్నించారు. దాదాపు కాలం చెల్లి 7 నెలలు నిల్వ ఉన్న మందులను ఇవ్వడం వల్లే తన గొర్రె చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యురాలు నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు చెప్పారు. కాగా ఈ కాలం చెల్లిన ఈ మందులను ఇప్పటికే పలువురికి పంపిణీ చేయగా వీటిని తిన్న పశువులు విరేచనాలు చేసుకుంటూ నీరసం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు కాలం చెల్లిన మందులు మాకు ఎందుకు ఇచ్చారని నిలదీస్తున్నారు. మృతి చెందిన గొర్రెకు పోస్ట్ మర్టాన్ని నిర్వహించారు.

## అప్పికొండ వీధిలో అన్నసంతర్పణ

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



భీమిలి అప్పికొండ వీధిలో అన్నసంతర్పణ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి అప్పికొండ వీధిలో వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మూడో వార్డు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు వార్డు ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్ వార్డు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొక్కిరి అప్పన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



## మద్దిలో భారీ అన్న దానం

పద్మనాభం సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

శ్రీ వర సిద్ధి వినాయక మహోత్సవాలను పుష్కరించుకొని మద్ది గ్రామంలో వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు కాళ్ళ నగేష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. సుమారు 3000 మంది భక్తులు స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి. కాళ్ళ పద్మ, సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

హైవే నిర్మాణం చేసిన నాటి నుంచి ఎప్పుడు వర్షం కురిసిన హైవే పై భారీగా నీరు నిల్వఉండపోయి ప్రయాణీకుల రాకపోకలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా నిన్న మాజీ మంత్రి, విశాఖ జిల్లా అధ్యక్షులు భీమిలీ శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు, హైవే పై డ్రైనేజీ సమస్యను పరిశీలించి 5 రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని ఎన్‌హెచ్-5 అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం ఉదయం నుంచి అధికారులంతా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేస్తున్నారు. 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, వార్డు సెక్రెటరీ చిప్పాడ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, కంచుబోయిన వెంకట్రావు, చెట్ల నర్సీ పాల్గొన్నారు.



## అంకంరెడ్డి మృతి తీరనిలోటు

నర్సీపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ అంకంరెడ్డి జమీల్ మృతి ఈ ప్రాంతానికి తీరని లోటు అని ఎంపీపీ సాగిన లక్ష్యం మూర్తి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో జమీల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మి మూర్తి మాట్లాడుతూ జమీల్ మరణం మండలానికే కాక నియోజక వర్గానికే తీరని లోటు అన్నారు. వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం గోపి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకను విజయవంతం చేయాలి: భాజపా

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలోని బీజేపీ ముఖ్య నాయకులతో సోమవారం జీకేవీధి భాజపా మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. 17న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలు గూడెం కొత్తవీధి మండలంలో నిర్వహించాలని భాజపా కార్యకర్తలందరూ తరలి రావాలని అన్నారు. బిజెపి ఎంపిటిసి రిమల రాజేశ్వరి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్, జిల్లా కార్యదర్శి ఎం లక్ష్మణరావు, అచ్యుత్, త్రినాథ్, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం....

## రంగురాళ్ల తవ్వకాలపై కన్నెర్ర చేసిన యంత్రాంగం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

వార్త ప్రభావం

గూడెంకొత్తవీధి మండలం దామనపల్లి పంచాయితీ పరిధిలో సిగినాపల్లి కొండలలో ఉన్నటువంటి ఖనిజ సంపదను బడా వ్యాపారుల ప్రోత్భలంతో జరుగుతున్న రంగురాళ్ల తవ్వకాలకు ఫారెస్ట్ అండ్ పోలీస్ అధికారులు అడ్డుకట్ట వెయ్యనున్నారు. వార్తాపత్రికలో నిన్నటి రోజున ప్రచురితమైన సిగినాపల్లి క్వారీలో భారీగా రంగురాళ్ల తవ్వకాలు శీర్షికను స్పందిస్తూ అటవీ శాఖ పోలీస్ శాఖ బృందాలతో ఆ ప్రాంతాన్ని పర్యటించడం జరిగింది. ఈ మేరకు ఆ ప్రాంత ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యాపారులు పెట్టే ప్రలోభాలకు గురై డబ్బులకు ఆశపడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దిగజార వద్దని అత్యాశతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలు జైలు పాలు చేసుకోవద్దని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎవరైనా వ్యక్తులు మిమ్మల్ని ప్రలోభాలకు గురి చేసి భయభ్రాంతులకు గురి చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని జీకేవిధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ తెలి పారు. అనంతరం అధికారులు బృందాలతో రంగురాలు తవ్వకాల జరిపిన ప్రదేశాలను పూర్తిగా పరిశీలించి సొరంగాలు మూసివేయుటకు పూర్తి చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది. స్థానిక గ్రామ ప్రజలందరూ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా వ్యవసాయ పనులపై ఆధారపడి లాభాలు అర్జించే ప్రయత్నం చేయాలని, చట్టాన్ని దిక్కరించి ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ ప్రశాంత్ శివ కిషోర్, డీఎఫ్ఓ సూర్యనారాయణ రాజు, సబ్ డిఎఫ్ఓ త్రిమూర్తులరెడ్డి, జీకేవిధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## మండలంలో రహదారుల తీరు మారేదెప్పుడో?

కొత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలో రహదారుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందనడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారుల పరిస్థితి మరింత దయనీయంగా మారాయి. సోమవారం మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న పారాపురం గ్రామ శివారులోని సందెమ్మతల్లి గుడి వద్ద గల ఒంపులో ఉన్న గోతుల్లో లోడుతో ఉన్న ఇసుక లారీ దిగిపోవడంతో ప్రయాణీకుల రాకపోకలకు కొన్ని గంటల పాటు అంతరాయం కలిగింది. అదే మాదిరిగా వంశధార నదీతీర గ్రామమైన నివగాం గ్రామ ప్రారంభంలో గల పెద్ద పెద్ద గోతుల్లో నీరు చేరి అటు ఒడిశా హద్దుబంగి నుంచి కొత్తూరు వైపు వస్తున్న వాహనాలకు, ఇటు కొత్తూరు నుంచి హద్దుబంగి వైపు వెళ్లే ప్రయాణీకులకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రధానంగా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద గల ఆర్టీసీ సముదాయానికి ఆనుకుని ఉన్నపాలకొండ రోడ్డు మార్గం బత్తిలి రోడ్డు మార్గం మరియు కాంప్లెక్స్ దరిలో ఉన్న పండ్ల దుఖాణాల వద్ద పరిస్థితులైతే చెప్పనలవి కాకుండా ఉన్నాయి. మండలంలో ఇన్ని రకాల రహదారి కష్టాలు ఉండి ప్రయాణీకులు, విద్యార్థులు తరచూ ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని చోద్యం చూస్తున్నట్లు ఉంటున్నారు తప్పా ప్రజల సమస్యలపై గాని, రహదారి కష్టాలపై కనికరం లేకపోవడంతో పాటు కనీసం వీరికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం పట్ల పలువురు ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు మండలంలోని గొట్టిపల్లి గిరిజన ప్రాంతంలోని పెదరాజపురం, చినరాజపురం తదితర గ్రామాల పరిధిలోని రహదారుల పరిస్థితులు కూడా అధ్వాన్నంగానే ఉన్నాయంటూ గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రస్తుత రహదారులతో ప్రజలు పడుతున్న ఇక్కట్లపై దృష్టి సారించి తక్షణమే పరిష్కార మార్గాలు చేపట్టాలని ప్రజలు,పాఠశాల విద్యార్థులు, ప్రయాణీకులు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో మండలంలోని రహదారుల తీరు మారుతుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## జగనన్న గోరుముద్ద నిర్వాహకులకు శిక్షణ

రేగిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలం ఉంగరాడమెట్ట సమీపంలో గల బాలయోగి గురుకుల పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఎం.వి.ప్రసాదరావు అధ్యక్షతన మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న జగనన్న గోరుముద్ద వంట నిర్వాహకులు, హెల్పర్స్‌తో వంట నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వరప్రసాదరావు మాట్లాడుతూ ఎండిఎం మెనూపై అవగాహన, ఆరోగ్యకరంగా ఏ విధంగా వండాలి, విద్యార్థులతో ఏ విధంగా మెలగాలి, వంటగది పరిశుభ్రత మరియు వంట పాత్రల పరిశుభ్రత ఏ విధంగా చేయాలి మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. సంకిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.లక్ష్మీనారాయణ వంట నిర్వాహకులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, కుక్‌లు, హెల్పర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కెంబూరు శ్రీనివాసరావు, ఎల్.డిఎ అప్పలనాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతకవిటిలో అన్నా క్యాంటీన్

సంతకవిటి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. వైసిపి ప్రభుత్వం రక్తపాతం చేస్తే మేము చేసేది మాత్రం అన్నదానం అని కోండ్రు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్, పార్టీ సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరి గణేష్, సర్పంచ్ బోసుబాబు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన అన్నాజీ మాస్టారు

### అవార్డు గ్రహీతకు సన్మానించిన వైశ్య సంఘం

వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఎందరో విద్యార్థుల జీవితాలకు వెలుగు నింపి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వారణాశి అన్నాజీరావు మాస్టారు అందరికీ ఆదర్శంగా నిలిచారనీ వీరఘట్టం వైశ్య సంఘం నాయకులు కొనియాడారు. ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్నిఅందుకున్న సందర్భంగా ఇక్కడ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయ రంగంలో విశేషమైన సేవలు అందించారనీ, వీటిని గుర్తించే జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందించారన్నారు.ఈయనను ఆదర్శంగా చేసుకుని మిగిలిన విద్యావంతులు ముందుకు సాగాలనీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. తనకు జరిగిన సన్మానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు డాక్టర్ భోగి సంపత్‌కుమార్, భోగి మణి, కెంగువ ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

### 53 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి

వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



వారంతా ఒకప్పుడు కలిసి చదువుకున్న విద్యార్థులు. నేడు ఆమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు అయిన వారు 53 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి వచ్చి కేరింతలతో చిన్న పిల్లల్లా మారిపోయి ఆ ప్రాంగణమంతా తమ ఆట పాటలతో దద్దరిల్లిపోయింది. 1968-69 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాడు చేసిన చిలిపి చేష్టలను మరోసారి గుర్తు చేసుకుని సరదాగా గడిపేసారు. అయితే 53 ఏళ్ల తర్వాత చిరునామాలు సేకరించి ఒకే వేదికపైకి రావడం విశేషమే మరి!

## ఘనంగా మహారుద్రాభిషేక సహిత మహారుద్రహోమం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలం నిమ్మాడ జంక్షన్ సమీపంలోని భవానీశంకర్ సన్నిదానంలో శ్రీవిద్యోపాసకులు రామాయణం, సూర్యబాగుశర్మ ఆధ్వర్యంలో మహారుద్రభిషేకం సహిత మహారుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబుశర్మ మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండప పూజలు, వేదస్వస్తి, పలు పూజలతో ప్రారంభించి లోక కళ్యాణార్ధం నమక, చమక పారాయణ నిర్వహించి సూర్య నమస్కారములు, మహారుద్రాభిషేకం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మహారుద్ర హోమం నిర్వహించారు. మహారుద్రాభిషేక సూర్య నమస్కారాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోష్యుల నానిబాబు శర్మ, బంకుపల్లి జనార్ధనశర్మ, జోష్యుల ప్రసాద్‌బాబు శర్మ, రామపంతులు సూర్యప్రసాద్‌శర్మ, యాజీ శర్మ, అనంత శర్మ, రుత్వికులు, భక్తులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## 104 ద్వారా రోగులకు సేవలు

కంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం 104 వాహనం ద్వారా నాణ్యమైన వైద్యం అందిస్తుందని 104 జిల్లా మేనేజర్ కె.ప్రదీప్ పేర్కొన్నారు. సోమవారం కంచిలి పంచాయతీ పిహెచ్‌సి వద్ద గల 104 వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 104 వాహనాలు ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి వాహనాన్ని కూడా పరిశీలించారు. సుమారు 40 మంది రోగులకు ఓపిని పరిశీలించారు. 104 వాహనం ఆయా గ్రామాల్లోకి వెళ్లి రోగులకు అక్కడే చికిత్సలు అందజేసి వారికి మందులు అందజేస్తారని చెప్పారు. రోగులకు ఆరోగ్యం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు. 104 వాహనం ప్రజలకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## రైతుల సాగునీటి సమస్యలు నెరవేర్చిన జెడ్పీటిసి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, బోరుభద్ర తీర ప్రాంతం గ్రామంలోని వంశధార కాలువలో పేరుకుపోయిన పూడికలను, జంగిల్ క్లియరెన్స్ తొలగింపు కార్యక్రమానికి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి సోమవారం టెంకాయ కొట్టి పూజాది కార్యక్రమాలతో ప్రారంభించారు. 25 ఆర్ మేఘవరం వంశధార కాలువలో పేరుకుపోయిన పూడికలు, ముళ్లపొదలు కారణంగా 11వేల ఎకరాల పంట పొలాలకు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను జెడ్పీటిసి వసంతరెడ్డి ఇటీవల పరిశీలించి కళ్లారా చూశారు. దీనిపై స్పందించి ఆయన వంశధార కాలువలో పూడికలు తొలగించి నీరు అందించేలా వారం రోజుల్లోగా చర్యలు చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా సోమవారం పూడికలు తొలగించే పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుసకల లక్ష్మికాంతం, ఎంపిటిసి ప్రతినిధి చింతాడ చిన్నారావు, ముద్దాపు కృష్ణారావు, ముద్దాపు రమణమూర్తి, వైస్ సర్పంచ్ కూస భాస్కరరావు, ధర్మవరపు అప్పారావు, కొత్తూరు సోమేశ్వరరావు, పొందూరు చలపతి, గుడ్ల చిన్నారావు, వజ్జ జగన్నాధం, గున్న కృష్ణారావు, లోళ్ల అప్పారావు, కూస లక్ష్మినారాయణ, బర్ల రమణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## భావితరాల బంగారు భవిష్యత్‌కు సిఎం భరోసా

ఆమదాలవలస, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను చిత్త శుద్ధితో అమలు చేస్తున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం యొక్క మనసులు గెలిచారని ఎపి శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమదాల వలస మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డు మేదరవీధి, కొత్తవీధి పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైసిపి క్యాడర్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఒక్కొక్క లబ్ధిదారునికి ఎంత మేరకు ఆర్థిక సహాయం జరిగిందో వివరించారు. స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే తనకు నేరుగా చెప్పాలని పలువురిని అడిగారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శమని కొనియాడారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా బడి రూపు రేఖలు మారాయన్నారు. ఏదైనా సాంకేతిక కారణం వలన పథకాలు దరి చేరని అర్హత కలిగిన వారు గ్రామంలో గల సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కుసుమంచి శ్యాంప్రసాద్, మామిడి ప్రభాకరరావు, మామిడి రమేష్‌కుమార్, దుంపల చిరంజీవి, సాదు కామేశ్వరరావు, పొదిలాపు తిరుపతి,పట్టణ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీను, సాదు చిరంజీవి, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

రణస్థలం, సెప్టెంబరు 12 ప్రభాతవార్త



మండలంలోని నారువ గ్రామానికి చెందిన జెవిఎన్ రాజు ఎచ్చెర్లలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధుల నిర్వహిస్తున్న ఆయన ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆకుటుంబ సభ్యులను జిల్లా ఎస్‌పి రాధిక ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు పి నర్సింహులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు అసోసియేషన్ సహాయ నిధి నుంచి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.లక్ష చెక్కును మృతుని కుటుంబ సభ్యులు అందజేశారు. పరామర్శించిన వారిలో జెఆర్‌పురం హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, రైటర్ బి ప్రకాష్ ఉన్నారు.

## ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

పాలకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా రోజురోజుకు రైతు వ్యవసాయం చేయడం భారమవుతోందని, రైతు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకర్లతో ప్రతినిధి బృందం మాట్లాడింది. వ్యవసాయ పెట్టుబడులు పెరుగుతండగా, మరోవైపు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల ధరలు విపరీతంగా పెరిగి రైతు పండించిన ధాన్యం అమ్మకం సమయంలో నిరాశతో కారుచవుకగా మిల్లర్లకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కోవలో రైతు నుంచి నేరుగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈనెల 17వ తేదీన శనివారం పాలకొండలో జరిగే రైతు సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాన్ని రైతులంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత అనుభవాలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికె కేంద్రాలు, ఇతర మార్గాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ లోప భూయిష్ట విధానాలు వల్ల మిల్లర్ల దోపిడికి అడ్డే లేకుండా పోయిందన్నారు. సమావేశానంతరం తదుపరి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చెందుకు ప్రయత్నం చేస్తామని అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశంలో రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కిమిడి రామ్మూర్తినాయుడు, ద్వారపూడి అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గురుబిల్లి అప్పలనాయుడు, నాయకులు వండాన కూర్మారావు, బలగ లక్ష్మినాయుడు తదితరులున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన డెంగ్యూ నివారణా చర్యలు

పాలకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు సోకకుండా ముందస్తు నివారణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ నడిపేన రామారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో వైద్యాధికారులు, సచివాలయాల శానిటరీ సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలు, అడ్మిన్‌లతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సచివాలయాల పరిధిలో ప్రత్యేక శానిటేషన్ నిర్వహించేందుకు 18 ప్రైవేటు వర్కర్లను నియమించడం జరిగిందని, వీరు డెంగ్యూ దోమ నిలయప్రాంతాల్లో ఖాలీబాటిళ్లు, వాడేసిన కొంబరి బొండాలు, రిఫ్రిజిరేటర్ వెనుక బాక్సులు, రుబ్బురోళ్లలో ఉన్న నీరు, వాటర్‌ట్యాంకులు శుభ్రపరిచేందుకు ఏర్పాటు చేశామన్నారు. సచివాలయానికి ఇద్దరు చొప్పున ప్రతి రోజు కనీసం 100 ఇళ్లకు తగ్గకుండా పనిచేస్తారన్నారు. అలాగే డెంగ్యూ నిర్ధారణకు ఎన్‌ఎస్‌ఎల్ కిట్లను, డిఎస్‌ఎల్ స్లైడ్లను అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలు వున్న వ్యక్తులకు డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పట్టణంలో ప్రతి రెండు సచివాలయాలకు ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు సూపర్‌వైజర్లు, ఒక మలేరియా సబ్‌యూనిట్ అధికారి, హెల్త్ సె క్రటరీలు, ఆశా కార్యకర్తలతో టీంలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అన్నవరం, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌తో పాటు ఇతర వైద్యాధికారులు, సచివాలయాల సెక్రటరీలు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ రామారావు పట్టణంలోని పలు అపారిశుద్ధ్య ప్రదేశాలను సందర్శించి పంచాయతీ సిబ్బంది చేపడుతున్న దోమల నివారణా చర్యలపై సూచనలందించారు.

## ఉపాధి, పనుల నిర్వహణపై సామాజిక తనిఖీ

పాలకొండ, సెప్టెంబర 12 ప్రభాతవార్త

మండలంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి తుది నివేదిక ప్రజావేదిక ద్వారా తెలపనున్నారని పాలకొండ మండల అభివృద్ధి అధికారి దొంక త్రినాధులు తెలిపారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 13వ తేదీ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్న ఈ విచారణ కమిటీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 11.07.2022 నుండి 23.07.2002, 02.09.2002 నుండి 12.09.2022వరకు జరిగిన ఉపాధి పనులపై తనిఖీ బృందాలు తుది నివేదిక అందిస్తాయన్నారు.

## విద్యార్థుల ఆత్మవిశ్వాసం స్థాయిపై లీడ్ టాటా ఇనిస్టిట్యూట్ నివేదిక

బలగ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైనెస్ భాగస్వామ్యంతో స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ నేడు మొదటి స్టూడెంట్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్ విడుదల చేసినట్టు వెల్లడించింది. ఇండెక్స్ గురించి లీడ్ కోఫౌండర్ సిఇఒ సుమీత్ మెహతా సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ అధ్యయనం ద్వారా పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఆత్మవిశ్వాస స్థాయిన ప్రాంతాలు, నగరాలు, జనాభా ఇతర అంశాల ఆధారంగా పరిశీలించామన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైనె స్‌తో భాగస్వామ్యం చేసుకుని విడుదల చేసిన లీడ్ యొక్క ఇండెక్స్ పలు ఆసక్తికరమైన అంశాలను విద్యార్థుల ఆత్మవిశ్వాసం పరంగా వెలడించిందన్నారు. ఇండియా ఆత్మవిశ్వాస స్థాయి 100గా ఉన్న స్కేల్‌పై 75గా వుంటే, 36 శాతం మంది విద్యార్థులు అత్యున్నత ఆత్మవిశ్వాసస్థాయి (81-100) చూపారు. హైదరాబాద్ ఇండెక్స్ స్కోర్ 87గా వుండగా, అంబాలా ఇండెక్స్ స్కోర్ 62గా వుందనా న్నరు. తద్వారా స్కోర్ పరంగా 25 అంతరం చూపడమే కాదు భారతదేశపు మెట్రో నగరాల విద్యార్థులు మెట్రోయేతర నగరాల్లోని తమ సహచర విద్యార్థులతో పోలిస్తే ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తున్నారని, మెరుగైన ప్రతిభకనబరుస్తున్నట్లు తేటతెల్లమైందని మెహతా స్పష్టం చేశారు.

## 15లోగా వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని ఇప్పటి వరకు కనీసం నిర్మాణ పనులు కూడా ప్రారంభించని ఆరు వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణం పనులు ఈ నెల 15లోగా ప్రారంభం కావాలని ఎంపిడిఓ ఉమాసుందరి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో భవన నిర్మాణాలపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సాపురం, పాలతలగాం, ఉమ్మిలాడ, నౌపడ2, హెచ్‌ఎన్‌పేట, మేఘవరం సచివాలయాల్లో వెల్‌నెస్ సెంటర్లు, ఇతర భవన నిర్మాణాలు సెప్టెంబర్ 15లోగా ప్రారంభించాలని, నవంబర్ 30నాటికి భవనాలన్నీ ప్రారంభోత్సవం జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. భవన నిర్మాణాల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే మాతో పాటు మీరు కూడా సస్పెండ్ అవుతారని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. హెచ్‌ఎన్‌పేట వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణానికి సిమెంట్ తీసుకుని కనీసం నిర్మాణ పనులు చేపట్టని కాంట్రాక్టర్‌పై తహశీల్దార్, ఎంపిడిఓలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే జగనన్న కాలనీ నిర్మాణంలో మండలం చాలా వెనుకబడి ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ చలమయ్య, పంచాయతీరాజ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఎఇ నరసింహరావు, పంచాయతీ రాజ్ జెఎ విష్ణుప్రియ, ఇఒపిఆర్‌డి శశిభూషణరావు పాల్గొన్నారు.

## పూర్తిగా గోతులు, గుమ్ములతో దర్శనమిస్తున్న రాజాం రోడ్లు

రాజాం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



పారి శ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన రాజాం పట్టణంలో ప్రధాన రహదారుల రోడ్ల దుస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది. రాజాం నుంచి పాలకొండ వెళ్లే రోడ్లు అయితే పూర్తిగా అస్తవ్యస్తంగా మారి రోడ్లు పూర్తిగా శిధిలమై అడుగు లోతు గోతులు గుమ్ములుగా ఏర్పడి వర్షం పడితే చిన్నపాటి నేల బావులను తలపిస్తున్నాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురి కావడం చాలా మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలవ్వడం నిత్యకృత్యంగా మారిపోయింది. సమీప గ్రామంలో ఎలాంటి రోడ్డు ప్రమాదం జరిగినా ఆసుపత్రులకు 108 వాహనం కూడా సమయానికి చేరుకోలేని పరిస్థితి నెలకొని బాధిత వ్యక్తులు నడి సంద్రంలోనే ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు నెలకొన్నాయి. రాజాం పాలకొండ రోడ్డు, డోలపేట, గాయత్రీకాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లు పెచ్చులూడి వర్షపునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోయి రాత్రిసమయంలో ఎక్కడ గుమ్ము ఉందో లేదో కనుగొనే పరిస్థితి లేకుండా చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులు ప్రయాణం చేయాలంటే ఒళ్లు హూనం చేసుకున్నట్లే. రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ఎక్కడికక్కడే మొరాయించి ప్రయాణీకులు అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానిక రాజాం బస్టాండ్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది. విపరీతమైన గోతులు, గుమ్ములతో ప్రయాణీకుల పాట్లు వర్ణణాతీతం. బస్టాండ్ ఆవరణలో వర్షపునీరు నిలిచిపోయి దుర్గంధం తలపిస్తూ దోమలు, ఈగలతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. కనీసం జిల్లా అధికారులైనా స్పందించి అత్యవసర నిధులు మంజూరు చేసి కనీసం రోడ్లు గుంతలు కప్పించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## పాముకాటుకు గురైన మహిళ

వంగర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



వంగర మండలం సీతారాంపురంలో కాంబోతుల లక్ష్మి (42) అనే మహిళ తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలోకి వెళ్లారు. తన పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో పాము కరిచిందని తెలిపారు. వెంటనే 108 కి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది రాజారావు, సంతోష్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి సపర్యలు చేసి ప్రథమ చికిత్స అందించారు. వ్యవసాయ పొలంలో ఉన్న గుర్తు తెలియని పాము కరవడం వలన ఆమెను రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రాణాపాయ స్థితి ఏమీ లేదని డాక్టర్ తెలియజేసినట్లు వారు తెలిపారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల వెల్లువ

వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. హుస్సేన్‌పురం, కంబరవలస, వీరఘట్టం గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు పోస్టులకు సంబంధించి 35 ధరఖాస్తులు, బొడ్లపాడు, ఆడారు గ్రామాల్లో ఆయా పోస్టులకు ధరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఐసిడిఎస్ పిఒ యు.పూర్ణిమ సోమవారం విలేకర్లుకు తెలిపారు.

## బాదుడే బాదుడు

సంతకవిటి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం సృష్టిస్తున్న రక్తపాతం, పెంచుకుపోతున్న అధిక ధరలు భరించలేక అన్ని వర్గాలకు చెందిన వారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజానీకం బుద్ధి చెప్పే రోజులు దగ్గర ఉన్నాయని మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ రాష్ట్ర తూర్పుకాపు చైర్మన్ కొల్ల అప్పలనాయుడు అన్నారు. మర్తివలస, సురవరం గ్రామాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. ఈ రెండు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులే ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పటికి ఆయా గ్రామాల ప్రజలు కొండ్రు, అప్పలనాయుడుకు నుదుట తిలకం దిద్దారు.

## ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని స్థానిక ముస్లీం సంక్షేమ సమితి కోరింది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. సుమారు 150 కుటుంబాలు కమిటీగా ఏర్పడ్డాయని లాలాపేటలో సుమారు 22 ఎకరాల వక్ఫ్‌బోర్డు స్థలం సొంత స్థలంగా అమ్మకాలు జరుగుతున్నాయని దీనిపై విచారణ జరపాలని కోరారు. మైనార్టీ సంఘం నాయకులు జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో ముస్లీం ప్రతినిధులు ఎస్.ఎ.అబ్దుల్, అలీంఖాన్, మస్తార్ షరీఫ్, అబ్దుల్ మున్నన్, పర్వేష్‌ఖాన్, సయ్యదా సుల్తానా, ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్, అలీంఖాన్, ఎస్.టి.మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం కుటుంబానికి 'నర్తు' పరామర్శ

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలం బాలకృష్ణాపురం పంచాయతీ మునిభద్ర లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోట శ్యాం అనే విద్యార్థి ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మందస మండలం కుంటికోట వద్ద ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శ్యాంసుందర్ రైలు పట్టాలపై మృతదేహంగా కనిపించాడు. ఈ విషయం తెలిసి రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు స్వగ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో కవిటి మాజీ ఎంపిపి నర్తు చామంతి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, మోహన్‌దాస్, భాస్కర్‌రెడ్డి, త్రినాధ్ బిసాయి, చిరంజీవి, కోట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్‌డే

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్‌పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలతో మనవరాళ్లు, మనవళ్లతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. విచిత్ర వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్సిఐ స్టేట్ కోఆర్డినేటర్‌గా దుర్గాప్రసాద్

కవిటి,సెప్టెంబరు12ప్రభాతవార్త:



హ్యూమన్‌రైట్స్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్రకోఆర్డినేటర్‌గా జిల్లాకు చెందిన గొండ్యాల దుర్గాప్రసాద్ నియామకం అయ్యారు.ఈమేరకు సంస్థ చైర్మన్ రవీంద్రకుమార్ నియామక ఉత్తర్వులు జారీచేసారు.జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టరు దేవభూషణరావు ఈ ఉత్తర్వులను దుర్గాప్రసాద్‌కు అందజేయడం జరిగింది.రెండున్నర దశాబ్దాలుగా జర్నలిస్ట్‌గా,తెలుగురాష్ట్రాల్లో న్యూస్ హెడ్‌గా పనిచేసి చేస్తున్నారు.కవిటిమండలం బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన గొండ్యాల దుర్గాప్రసాద్‌ను హెచ్‌ఆర్‌సిఐ రాష్ట్రకోఆర్డినేటర్‌గా నియామకంపట్ల స్పీకరు తమ్మినేని సీతారాం,మంత్రులు బొత్స సత్యంనారాయణ,సీదిరి అప్పల రాజు, టిడిపి రాష్ట్రఅధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు,అలానే జెడ్‌పి చైర్మన్ పిరియా విజయసాయి రాజు,ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్,వర్కింగ్ జర్నలిస్ట్ ఆసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాలరావు,ప్రతినిధులు పరమేశ్వరరావు,జోగినాయుడుతోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

# అమ్మవారి పండుగ వస్తోంది.. రహదారులు బాగు చేయండి

## స్పందనలో టీడీపీ వినతి



విజయనగరం (ప్రభాతవార్త) :

వచ్చే నెల రెండో వారంలో జరుగనున్న శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ దగ్గర పడుతుండడంతో రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా రహదారులను బాగు చేయాలని తెలుగుదేశం పార్టీ కోరింది. ఈమేరకు ఒక వినతిపత్రాన్ని కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎ.సూర్యకుమారికి అందజేశారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ జరుగుతుందని, ఇందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలసి రహదారుల సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కనకల మురళి, నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు మీడియాతో మాట్లాడుతూ గత రెండేళ్లుగా కరోనా వలన ప్రత్యక్షంగా అమ్మవారి సిరిమాను జాతరలో భక్తులు పాల్గొనలేకపోయారన్నారు. అయితే ఈ ఏడాది కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టడం వలన పెద్ద ఎత్తున భక్తులు లక్షల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి, సిరిమాను జాతరకు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నామన్నారు. అయితే జిల్లా కేంద్రంలోని శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెలకు వచ్చే ప్రధాన రహదారులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులను పండగకు ముందు బాగుచేయాలని కోరారు. కలెక్టర్ కూడా సానకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, పార్టీ నాయకులు గొల్లకోటి శివ, రొంగలి రామారావు, కోండ్రు శ్రీను, రాజశేఖర్, కంది మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ ఎమ్మెల్యేపై టీడీపీ ఫిర్యాదు



విజయనగరం (ప్రభాతవార్త):

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను టీడీపీ తీవ్రంగా ఖండించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కుటుంబంపైన చేసిన వ్యాఖ్యల పట్ల టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యకత ం చేస్తూ సోమవారం సాయంత్రం టౌన్ డిఎస్పీ త్రినాధరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు తదితరులు మాటాల్డుతూ శాసనసభ్యుడై ఉండి హుందాగా వ్యవహరించాల్సిన గుడివాడ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు (నాని) పదేపదే మాట్లాడుతున్న తీరు సరైనది కాదన్నారు. చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నాఉ. కొడాలి నాని మాట్లాడుతున్న తీరు ప్రజాస్వామ్యానికి మంచిదికాదన్నారు. ప్రజలందరూ ఆయన మాటలను చూసి ఖండిస్తున్నారన్నారు. ఏ కుటుంబం ఎటువంటిదో అందరికీ తెలుసునని, కొడాలి నాని తీరు మార్చుకోకపోతే సభ్యసమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ముద్దాడ చంద్రశేఖర్, కోండ్రు శ్రీను, రాజునాయుడు, ఆర్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబించేలా విజయనగరం ఉత్సవాలు



విజయనగరం (ప్రభాత వార్త) :

విజయనగరం సంస్కృతీ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, కళారంగ విశిష్టతలను ప్రతిబింబించేలా విజయనగరం ఉత్సవాలను నిర్వహిద్దామని దానికిగాను అన్ని విభాగాల అధికారులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలు అమ్మవారి జాతరను సంతృప్తికర స్థాయిలో జరిపించుకోలేకపోయామని కావున ఈ ఏడాది అన్ని రకాల ప్రదర్శనలకు, కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అంగరంగ వైభవంగా పైడితల్లి జాతరను చేసుకందామని పిలుపునిచ్చారు. అమ్మవారి పండగలో భాగంగా అక్టోబర్ 9 నుంచి 11వ తేదీ వరకు విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని, తగిన చర్యలు ప్రారంభించాలని స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన ఉత్సవాల సమన్వయ కమిటీ సమావేశంలో పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణలో అనుసరించాల్సిన విధివిధానాలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. ఏయే విభాగం ఏయే కార్యక్రమాలు చేపట్టాలో దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిలతో కలిసి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జెడ్పీ ఛైర్మన్ పలు అంశాలపై సూచనలు చేశారు. అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాలు విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. పైడితల్లి అమ్మవారి పండగ ప్రారంభం రోజున అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అమ్మవారి ఆలయం నుంచి ఆనందగజపతి ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించింది. ర్యాలీలో భాగంగా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జెడ్పీ ఛైర్మన్ సూచించారు. ర్యాలీగా వెళ్లిన వారంతా ఆనందగజపతి ఆడిటోరియం మీదుగా సాగాలని, అనంతరం ఆడిటోరియంలో ఉత్సవాల ప్రారంభ సూచకంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అతిరథ మహారథుల ప్రసంగాలతో సంప్రదాయ కార్యక్రమాలతో అటు అమ్మవారి పండగ, ఇటు విజయనగరం ఉత్సవాలు ప్రారంభమవుతాయని జెడ్పీ ఛైర్మన్ పేర్కొన్నారు. అయోధ్య మైదానంలో మ్యూజికల్ నైట్స్ కార్యక్రమం, వివిధ స్టాళ్ల ఏర్పాటు, అలరింపజేసే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మ్యూజికల్ నైట్స్ కార్యక్రమానికి సినీ తారలను ఆహ్వానించాలని నిర్ణయించారు. పులివేషాలు, ఫైర్ షోలు యధావిధిగా జరిపించాలని పేర్కొన్నారు.

సమన్వయంతో ముందుకెళ్దాం :అన్ని విభాగాల అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకెళ్లి ఉత్సవాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో, అమ్మవారి జాతరలో ఏయే విభాగాలు ఏయే బాధ్యతలను నిర్వర్తించాలి అనే అంశాలపై మార్గనిర్దేశం చేశారు. సమన్వయ కృషితో ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్వో గణపతిరావు, ఆర్డీఓ సూర్యకళ, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐపై దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలి



పాచిపెంట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

బాధ్యతగల పోలీస్ అధికారి స్థానంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పాచిపెంట ఎస్.ఐ ఎం.వెంకటరమణపై దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొరజన్ని సింహచలం, స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట మండలపరిషత్ కార్యాలయంలో గల ఎంపిపి చాంబర్‌లో ఆదివారం ఎంపిపి ప్రతినిధి ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడాల్సి ఒక పోలీసు అధికారి అవినీతి అక్రమాలకు పాల్పడటం చాలా బాధాకరమన్నారు. మండలంలో నాటుసారా, గుట్కా వ్యాపారాలు విచ్చలవిడిగా సాగుతున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని, అంతేకాకుండా వారి నుంచి పెద్ద మొత్తంలో బేరసారాల కుదుర్చుకుని నాటుసారా, గుట్కా, వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు విరివిగా వినిపిస్తున్నాయి. ఒడిసా నుంచి పాచిపెంట మండలం మీదుగా గంజాయి పెద్ద ఎత్తున తరలి శెలుతున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా మండలంలో పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ రవాణా సాగుతుందని, పలు పత్రికల్లో అనేక కథనాలు వచ్చినప్పటికీ కూడా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోకుండా, ఇసుకాసురులకు కొమ్ముకాస్తు, వారి నుంచి కమిషన్‌లు తీసుకుంటూ వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఇదే విషయంపై వైఎస్సార్ సిపి జిల్లా కార్యదర్శి ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు ఎస్.ఐ ని ప్రశ్నించగా నాకు నచ్చినట్లు చేస్తానని మీకు నచ్చిన వారికి ఫిర్యాదు చేసుకోమనడం గమనార్హం. ప్రజాప్రతినిధి అనే గౌరవం లేకుండా మాట్లాడారన్నారు. మండలంలో కొంతమంది బాదితులు, పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే మొదటి కేసు నమోదు చేసే, అనంతరం ముద్దాయితో బేరం కుదుర్చుకుని బాదితుడిని రాజీకి రావాలని లేదంటే తిరిగి నీపై కేసులు నమోదు చేస్తామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మొదగ సర్పంచ్, మజ్జి సింహాచలంపై మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి దాడి చేస్తే, వెంటనే సింహాచలం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కనీసం ఏడు రోజులు పాటు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఈయనతో పాటు శ్రీరాము కానిస్టేబుల్ కూడా అవినీతికి పాల్పడుతున్నారని వీరివురుపై అనేక అనుమానాలు ఉన్నాయని వెంటనే వీరిని బదిలీ చేయాలన్నారు. వీరిపై డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరకు, ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలనాయుడు, మాజీ వైస్ ఎంపిపి త్తికాయల గౌరీశ్వరరావు, స్థానిక ఎంపిటిసి దండి ఏడుకొండలు, వైఎస్సార్‌సిపి జిల్లా కార్యదర్శి కలువలపల్లి పెద్దబాబు, పాంచాలి మాజీ సర్పంచ్ శనాపతి నారాయణరావు పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి

గరివిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

గణపతి ఆశీస్సులతో ప్రజలంతా క్షేమంగా ఉండాలని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. గణనాథుని నవరాత్రోత్సవాలు ముగింపు సందర్భంగా గరివిడిలోని బి.పి కాలనీ ఇతర కాలనీల్లో ఆయన నిమజ్జనోత్సవాల్లో పాల్గొన్నారు. గణనాధుని ఆశీస్సులతో ప్రతీ ఇంట ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలన్నారు. ప్రజల సుబిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు, నిర్వాహకులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అక్కడి వారిని అలరించాయి. భక్తులు పెద్దఎత్తున పాల్గొని వినాయకుడుని దర్శించుకున్నారు. కాగా గరివిడిలో ఆదివారం జరిగిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు. నిమజ్జనోత్సవంలో అల్లం కనకేశ్వరరావు, ఉప్పు శ్రీను, ఇతర స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొని ఆటపాటలలో భక్తులను అలరింపజేశారు.

# కొడాలి నానిని వెంటనే అరెస్టు చేయాలి



శృంగవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మీకు దమ్ము, ధైర్యం ఉంటే చంద్రబాబును రాజకీయపరగా ఎదుర్కోండి అంతే తప్పా తెరచాటు నుంచి ఒక చిల్లర వ్యక్తితో తిట్టించడం ఇది ముఖ్యమంత్రి పదవికి తగునా అని ఎస్.కోట నియోజకవర్గ టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆరోపించారు. ఇటీవల వైసిపి పార్టీ మాజీ మంత్రి కొడాలినాని, చంద్రబాబు,లోకేష్‌బాబులపై తీవ్ర పదజాలంతో దూషించడం, అనుచిత వ్యాఖ్యానాలకు నిరసనలు వ్యక్తం చేస్తూ సోమవారం ఎస్.కోట పోలీస్‌స్టేషన్ కొడాలి నానిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కోళ్ళ విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల్లో చంద్రబాబు ఎదుగుదలను జీర్ణించుకోలేక రాజకీయంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబుపై వ్యక్తిగతంగా కుటుంబంపైన విమర్శలకు దిగుతున్నారని, సభ్యత సంస్కారంలేని కొడాలి నానితో తీవ్ర పదజాలంతో తిట్టించడం ఎంతవరకు సమంజసమన్నారు. భూతులు తిడితే ఓట్లు రావాని, ముందు ప్రజల మనసులను గెలవాలని అది ఒక్క చంద్రబాబుకే చెల్లిందన్నారు. మీ అవినీతి రాజకీయాలకు కాలం చెల్లె రోజులు దగ్గర పడ్డాయన్నారు. పెద్దలన్నా, మహిళలన్నా కొడాలి నానికి గౌరవం లేదని అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నికవవ్వడం దురదృష్టకరమన్నారు. అందువలన కొడాలి నాని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎంకు మహిళల అభిమానం



సాలూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలలో డిప్యూటీ సిఎం రాజన్న దొరకు మహిళలు హారతులు పట్టి, ఆయ నపై పూలు విసిరారు. ఘనంగా స్వాగతం పలకడంలో పోటీ పడి తగ్గేదేలే అంటున్నారు. అలాగే సోమవారం మండలంలో కరకవలస, గుర్రపువలస, కొమ్మానవలస గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరకు మెడలో మాలలు వేసి నీరాజనాలతో మహిళలు స్వాగతం పలికి తమ అభిమాన్ని చాటుకున్నారు. అనంతరం ఆ గ్రామాల్లో ఉంటున్న గిరిజన మహిళలు దింసా నృత్యం చేస్తూ ఉంటే డిప్యూటీ సిఎం ఎంతో ఆనందంగా తిలకించారు. అనంతరం గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అని ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలు ఎదుగుదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రాజకీయంగా పదువులు అచ్చి ఎంతో ప్రోత్సహిస్తున్నారని అలాగే అవ్వతాతలు అక్క చెల్లెలు, ప్రతిఒక్కరూ జగనన్న అదరించి దీవించాలని ఈ సందర్భంగా కోరారు. మండల వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, ఎఎంసి చైర్మన్ దండి అనంతకుమారి, శ్రీనివాసరావు, పాలవలస రామ, వైకాపా లీడర్లు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పెద్దఎత్తున గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అటకెక్కిన గిరిజన విద్య



మెంటాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మెంటాడలో అధికారులు, ప్రజాప్రతినిధులు మారుతున్నారు గానీ గిరిజన గ్రామాల్లో సౌకర్యాలు మాత్రం పూజ్యం. మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ పరిధిలో గల కొండపర్తి, బాడవ గిరిజన గ్రామాల గిరిజనులకు విద్యా అందని ద్రాక్షగా మారింది. దీనంతటికీ ప్రదాన కారణం ఆదార్ కార్డు లేకపోవడమే చదువుకోవాలన్న ఆశ ఉన్నప్పటికీ ఆశలు అడియాసలయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలని ప్రభుత్వ పక్కగా ఇస్తున్నప్పటికీ గిరిజన గ్రామాల గిరిజనులకు మాత్రం అందడం లేదు దీంతో గత్యంతరం లేక పశువుల కాపరి లాగా మారుతున్నారు. బాల్యంలోనే విద్యకు దూరమవుతున్న వీరిని అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో గ్రామాల విద్య మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారింది. ఎప్పటికైనా ప్రజాప్రతినిదులు అదికారులు స్పందించి విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు విద్యనందించే ఏర్పాట్లు చేయాలని గిరిజన గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

# వెనువెంటనే సమస్యలు పరిష్కారం



కురుపాం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

సమస్యలు తమ దృష్టిలోకి వచ్చిన వెంటనే అక్కడ పరిష్కరిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పరిష్కరిస్తున్నారు. సోమవారం కురుపాం పంచాయతీ చెరువు కొమ్మవలస, శివ్వన్నపేటలో కొన్ని వీధులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. చెరువు కొమ్మవలసలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి ఘనంగా సన్మానించారు. ఆ గ్రామంలో రెవెన్యూ సమస్య ఆమె దృష్టిలోకి వచ్చిన వెంటనే అధికారులకు పిలిచి అక్కడే పరిష్కరించడంతో గ్రామస్తులు జేజేలు కొట్టారు. అలాగే శివ్వన్నపేటలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సక్రమంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే అక్కడే అధికారులకు అడిగి పరిష్కారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ గార సుజాత, ఎంపిటిసిలు బంగారునాఉడు, స్వామి, కో ఆప్షన్ సభ్యులు నిషార్, జిలాని, ఉపసర్పంచ్‌లు ఆదిల్, మాజీ జడ్పీటీసీ కోటేశ్వరరావు, ఎ.ఎం.సి ఛైర్మన్ వెంకటరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధుల సహాయం కోసం హెల్ప్‌లైన్

పార్వతీపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



వృద్ధుల సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 14567 వినియోగించుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ 14567 పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు, కార్యాచరణ కేంద్రాలు, ఆసుపత్రులు తదితర వివరాల కోసం, పెన్షన్ చట్టపరమైన సమస్యలపై సలహాలు సూచనలకు కోసం, బావోద్వేగమైన విషయాలను హెల్ప్‌లైన్‌తో పంచుకోవడం కోసం ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందని తెలిపారు. వృద్ధులను హింసించిన,ఆ ఇంటి నుంచి బయటకు గెంటి వేయబడిన హెల్ప్‌లైన్లు లైన్ సేవలను ప్రజలకు తెలియపరిచేలా చేయాలని సూచించారు. అలాగే వృద్ధులు, తల్లిదండ్రులు ఈ హెల్ప్‌లైన్ 14567 సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.సిఐ ఎన్.శ్రీనివాసరావు, పాలకొండ సిఐ మురళీధర్, జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ టి.తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 16న జాబ్‌మేళా

పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

పార్వతీపురం మన్యం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన మెగాజాబ్ మేళాను శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశారు. జాబ్‌మేళలో సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్, ఆపోలో ఫార్మసీ, సినాప్టిక్‌లాబ్స్, హెచ్.డి.ఎస్.సి, ఎస్.బి.ఐ కార్డ్స్, బ్యాంకు ఆఫ్ బరోడా, అవంటెల్ లిమిటెడ్, బాల్ బెవరేజ్ ప్యాకింగ్ ప్రైవేటు లిమిటెండ్ అనే 13 కంపెనీలో ఇందులో పాల్గొయని ఆయన తెలిపారు. 775 ఉద్యోగాల భర్తీ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. కంపెనీల ట్రైనీ ఉద్యోగాల నుంచి పార్మసిస్ట్, ఎగ్జిక్యూటివ్, రిలేషన ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పొడ్రక్షన్ తదితర ఉద్యోగాలలో నియామకాలు చేపట్టనున్నాయన్నారు. రూ. పది నుంచి 25 వేల వరకు వేతనాలు లబించే ఉద్యగాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సుగల పురుషులు, మహిళలు మేళాకు అర్హులని చెప్పారు. పదోతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో డిగ్రీ, బిటెక్ వారి విద్యార్థులు కలిగి అభ్యర్థులు ఇందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6305110947 ఫోన్‌కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఒ ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అదికారి జి.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

# పేదలకు వరం షాదీతోపా, కల్యాణమస్తు

గరివిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



వైఎస్సార్ కల్యాణమస్తు షాదీతోపా పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి గరివిడికి చెందిన ముస్లింలు క్షీరాబిషేకం చేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు ఇక్బాల్ నేతృత్వంలో ముస్లిం సంఘ ప్రతినిధులు మహిళలు జగన్ చిత్రపటానికి పాలాబిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. షాదీతోపా పేరుతో లక్ష రూపాయలు ఇవ్వడం మైనారిటీలకు మేలు జరుగుతుందని వారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్‌తో పాటు జడ్పీటీసీ వాకాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మా హక్కులు, అధికారాలు మాకు కల్పించండి



మెంటాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

ఎంపిటిసిలకు ప్రభుత్వం కల్పించిన హక్కులు, అధికారాలు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కల్పించడం లేదని టిడిపి ఎంపిటిసిలు ఆవేదన వ్యక ్తం చేశారు. సోమవారం మెంటాడలో విలేకర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల కోసం సర్వసభ్య సమావేశంలో గొంతు విప్పితే వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిల మీద దాడికి దిగుతున్నారన్నారు. ప్రభుత్వం కల్పించిన విధులు, నిధులు తమకు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు కేటాయించిన ప్రభుత్వం భూములు బి.సిలకు బదలాయింపు చేయడం అన్యాయమని అన్నారు. వైసిపి ప్రజాప్రతినిధులు తమ పేరును పట్టాలు చేసుకున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. వాటిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వెంకటర రమణ, ఎంపిడిఒ త్రివిక్రమరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదమేడపల్లి, ఎంపిటిసి రెడ్డి ఎర్నాయుడు, ఇప్పలవలస ఎంపిటిసి గుమ్మిడి ప్రవీణ్, ఆంద్ర ఎంపిటిసి అప్పలనర్సమ్మ, జె.టి.పేట ఎంపిటిసి సిద్దల లక్ష్మి, టిడిపి సీనియర్ నేతలు గెద్ద అన్నవరం, జి.నాగేశ్వరరావు, రెడ్డి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

పార్వతీపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :




రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యా యుల కు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అబినందనలు తెలియజేశారు. సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్‌ను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు డోకిశీల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.వాసుదేవరావు, ఎంపియుపి పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జి.సూర్యనారాయణ, వి.వి.ఎస్.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సంస్కృతం) జె.బి.తురుమలాచార్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మరింత మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా నుంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉపాధ్యాయులు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో విజ్ఞానానికి, నైపుణ్యానికి కొదవ లేదని పేర్కొంటూ గుణాత్మక, ప్రమాణిక విద్యనందించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి ముఖ్యంగా భావితరాలకు నైతిక విలువలు నేర్పడం ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతి ఏడాది రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఒ ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో వ్యక్తి మృతి



వేపాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మండలంలోని వావిలపాడు గ్రామంలో సోమవారం పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబందించి గ్రామస్తులు వల్లంపూడి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పెనగంటి సన్యాసిరావు (58) తనకు నల్లబిల్లి రెవెన్యూలో ఆనంచారం చెరువు దిగువున ఉన్న పొలంలో వరి చేనును చూసేందుకు ఉదయం 10 గంటల ప్రాంతంలో వెళ్ళారు. పొలం గట్టుపై గడ్డి ఉండటంతో గడ్డిలో ఉన్న పాము కాటు వేసింది. పాము కాటు వేసిన విషయానిన గుర్తించిన సన్యాసిరావు ఇంటి ముఖం పట్టారు. పొలం సమీపంలో ఉన్న రహదారి వరకు వచ్చి కూర్చొండి పోయాడు. విషయాన్ని తెలుకున్న బాటసారి ఇంటికి దారి పెట్టారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు సన్యాసిరావును దేవరాపల్లి జిల్లా కె.కోటపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ వైద్యుల ప్రదమ చికిత్స అందిస్తుడగా సన్యాసిరావు మృతి చెందాడని తెలిపారు. సన్యాసిరావుది విజయనగరం జిల్లా వేపాడ మంలంలోని వావిలపాడు గ్రామం కావడంతో కోటపాడు ఆసుపత్రి వైద్యులు మృతదేహాన్ని ఎస్.కోట ప్రభుత్వాసుపత్రి తరలించారు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మండలంలోని తలారి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని తలారీలో అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడే పరిష్కారం చేవారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, జడ్పీటీసీ ముమ్మూలూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, వైఎస్సార్ సిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

